AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



రష్యా చమురుపై ఈయూ ఆంక్షలు... భారతీయ షిప్పింగ్ కంపెనీలపై ఎఫెక్ట్ 2లో



భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

సంపుటి : 03 సంచిక : 168 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, ఆదివారం 27-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## ఇక చాలు.. గాజాలో పని ముగించండి



గాజాలో చేపట్టిన మిలిటరీ ఆపరేషన్‌ను ఉధృతం చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇజ్రాయెల్‌ను కోరారు.

గాజాలో చేపట్టిన మిలిటరీ ఆపరేషన్‌ను ఉధృతం చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇజ్రాయెల్‌ను కోరారు. అమెరికా ప్రతిపాదించిన కాల్పుల విరమణ ప్రతిపాదనను హమాస్ సంస్థ తిరస్కరించింది. ఈ పరిణామంతో రగిలిపోయిన ట్రంప్.. ఆ సంస్థ కథ ముగించాల్సిందేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో



## పాలస్తీనాకు మద్దతుగా ఫ్రాన్స్

పాలస్తీనాను దేశంగా గుర్తిస్తామన్న మాక్రాన్

మాక్రాన్ తీరుపై అమెరికా, ఇజ్రాయెల్ ఆగ్రహం మిగతా 2లో

## తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు



- ప్రజాస్వామ్యంలో తప్పు చేసిన వారెవరైనా శిక్ష తప్పదని ఏపీ రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు.
- గత పాలకులు మద్యంలో రూ.4 వేల కోట్లు అవినీతి చేసి జైలుపాలయ్యారని ఎద్దేవా చేశారు.

గోపాలపురం: ప్రజాస్వామ్యంలో తప్పు చేసిన వారెవరైనా శిక్ష తప్పదని ఏపీ రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. గత పాలకులు మద్యంలో మిగతా 2లో

## ఏపీ విద్యావ్యవస్థలో
# సంస్కరణల జోరు

ఆంధ్రప్రదేశ్‌లో విద్యాశాఖలో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టేందుకు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ చురుకైన చర్యలు చేపడుతున్నారు.

ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల, ఇంటర్‌మీడియట్, ఉన్నత విద్యపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

నిబంధనలకు అనుగుణంగా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఈ చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు మంత్రి లోకేష్ పలు ఆదేశాలు జారీ చేశారు.

విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠ్యపుస్తకాలు, కిట్లు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

అంతేకాక, జూన్ 6 నుంచి డీఎస్సీ పరీక్షల నిర్వహణకు సన్నద్ధం కావాలని ఆదేశించారు.

ఈ చర్యలు విద్యార్థులకు సకాలంలో సౌకర్యాలు అందేలా చేయడంతో పాటు ఉపాధ్యాయ నియామకాల్లో పారదర్శకతను నిర్ధారిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

### గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజుకు మంత్రి లోకేష్ శుభాకాంక్షలు

### మీకు హ్యాట్సాఫ్ సార్'.. ఇంగ్లీష్ టీచర్ పై మంత్రి లోకేష్ ప్రశంసలు

ఆంధ్రప్రదేశ్‌లో విద్యాశాఖలో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టేందుకు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ చురుకైన చర్యలు చేపడుతున్నారు. మిగతా 2లో



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ తరుణంలో తాజాగా ఏపీ విద్యా, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి హాజరైనట్లు మంత్రి లోకేష్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

## కరేడు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు



- కరేడు గ్రామ ప్రజలను పోలీసులు, అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు.
- బలవంతపు భూసేకరణ కోసం ఎస్టీ మహిళలపై అక్రమ కేసులు పెడతారా? అని ప్రశ్నించారు.

తాడేపల్లి: కరేడు గ్రామ ప్రజలను పోలీసులు, అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు. బలవంతపు మిగతా 2లో

## మిస్ వరల్డ్ పోటీదారుల ఫోన్లను ట్యాప్ చేశారు



- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కేసు నమోదు
- రేవంత్ రెడ్డి తన భార్య ఫోన్ కూడా ట్యాప్ చేశారని ఆరోపణ
- రేవంత్ రెడ్డి ఎవరెవరితో తిరిగారో ఆ పేర్లు బయటపెడతానని హెచ్చరిక

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి చివరకు తన భార్య ఫోన్‌ను కూడా మిగతా 2లో

## రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని
# మా ప్రభుత్వం నెరవేర్చింది

సర్వే ప్రకారం తెలంగాణలో బీసీలు 56.36 శాతం ఉన్నారు

3.9 శాతం మంది తమది ఏ కులం కాదని ప్రకటించుకున్నారు.. ఇదొక సరికొత్త పరిణామం

రాహుల్‌గాంధీ హామీ మేరకు తమ ప్రభు త్వం కుల గణన చేసి, ఆ మేరకు బీసీలకు 42 శాతం రిజ ర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

తెలంగాణలో తమ ప్రభుత్వం ఇంటింటికీ తిరిగి ప్రజల స్వీయ ధ్రువీకరణ పత్రంతో సేకరించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే దేశానికే రోల్‌మోడల్ అని అన్నారు.

ఈ సర్వేకు సంబంధించిన 88 కోట్ల పేజీల డేటా తమ వద్ద ఉందన్నారు.

'భారత్ జోడో' యాత్రలో రాహుల్‌గాంధీ కుల గణనకు హామీ ఇచ్చారు.

అనేక మంది అమరులయ్యారు. కానీ 2009, డిసెంబర్ 9న ప్రకటన చేయడంతో పాటు తెలంగాణ ఇచ్చి తెలంగాణ ప్రజల కలను సోనియాగాంధీ నెరవేర్చారు.

అదే తెలంగాణలో కుల గణనపై రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని మా ప్రభుత్వం నెరవేర్చింది..' అని రేవంత్‌రెడ్డి చెప్పారు.

### పార్లమెంటులో పోరాడండి

### బీసీ రిజర్వేషన్ బిల్లులపై కాంగ్రెస్ ఎంపీలకు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

### తనతోపాటు, మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు జంతర్ మంతర్ వద్ద పోరాడతాం

### రాష్ట్రంలో కులగణన సర్వేకు సంబంధించి మా వద్ద 88 కోట్ల పేజీల డేటా ఉంది



'బీజేపీ నాయకులు చెప్పినవి ఏవీ చేయరు. గాంధీ కుటుంబం చెప్పిన ప్రతి మాటను నిలుపుకుంటుంది. కుల గణనకు సంబంధించి మా ప్రభుత్వం 56 ప్రశ్నలతో ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తి వద్దకు వెళ్లి సమాచారం సేకరించింది. సర్వే ప్రకారం తెలంగాణలో బీసీలు 56.36 శాతం ఉన్నారు. 3.9 శాతం మంది తమది ఏ కులం కాదని ప్రకటించుకున్నారు.

న్యూఢిల్లీ: రాహుల్‌గాంధీ హామీ మేరకు తమ ప్రభు త్వం కుల గణన చేసి, ఆ మేరకు బీసీలకు 42 శాతం రిజ ర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ బిల్లులను లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదింప జేసేందుకు రాహుల్ గాంధీ, ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ ఎంపీలు పోరాడాలని విజ్ఞప్తి చేశారు. తాను, తన మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలందరం జంతర్‌మంతర్ వద్ద పోరాడతామని చెప్పారు. తెలంగాణలో తమ ప్రభుత్వం మిగతా 2లో

## 42 శాతం రిజర్వేషన్లతో నిజమైన బీసీలు నష్టపోతారు

రాహుల్‌గాంధీ క్యాస్ట్ ఏంటి..?

తెలంగాణ ప్రభుత్వ కులగణనపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

మేం కాంగ్రెస్‌లా తూతూమంత్రంగా కాకుండా రాజ్యాంగబద్ధమైన కులగణన చేసి బీసీలకు న్యాయం చేస్తాం

రేవంత్, రాహుల్ ద్వయం బీసీలను మభ్యపెడుతున్నారంటూ విమర్శ



తెలంగాణ హైకోర్టు ఆదేశాల ప్రకారం పెంచిన రిజర్వేషన్లతోనే స్పష్టంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని.. 42 శాతం రిజర్వేషన్లు అక్బరుద్దీన్, అసదుద్దీన్ ఒవైసీ, అజారుద్దీన్, షబ్బీర్ అలీలాంటి ముస్లింలకు కాకుండా పూర్తిగా బీసీలకే అందేలా వారికే న్యాయం జరిగేలా రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.వేరే వారికి నీతులు చెప్పే ముందు రేవంత్‌రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేసి, బీసీని ముఖ్యమంత్రిని చేయాలని సవాల్ విసిరారు.ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మిగతా 2లో

## అది నా తప్పే.. ఇప్పుడు సరిదిద్దుతున్నాం



- తెలంగాణ కులగణనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి ప్రశంసలు గుప్పించారు.
- కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన చేయలేకపోయామని, అది ముమ్మాటికీ తన తప్పిదమేనని అన్నారాయన. మిగతా 2లో

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తాయని కేటీఆర్ భయపడుతున్నారు

### కేటీఆర్ ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం

రేవంత్ పై బురద చల్లడం కోసం తనపై ఆరోపణలు చేస్తున్నారన్న సీఎం రమేశ్

బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీలో రూ.1,660 కోట్ల రోడ్డు పనులు ఇచ్చారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించడం తెలిసిందే.



బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీలో రూ.1,660 కోట్ల రోడ్డు పనులు ఇచ్చారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించడం తెలిసిందే. దీనిపై సీఎం రమేశ్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో తనకు సీఎం రేవంత్ రెడ్డి భారీ నామినేషన్ వర్క్ ఇచ్చారంటూ మిగతా 2లో

## వివాదాస్పదంగా చిత్తూరు ఎస్పీ
# మణికంఠ వ్యవహార శైలి

### ఇలా చేయడం సరికాదు.

మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గన్ మెన్ కాలేశా తొలగింపుపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వ ఆదేశాలతో ఎస్పీ మణికంఠ ఇలాంటి చర్యలు తీసుకోవడం కరెక్ట్ కాదని వ్యాఖ్యలు చేశారు.



తిరుపతి: మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గన్ మెన్ మిగతా 2లో

## ఇక చాలు.. గాజాలో పని ముగించండి

స్కాట్లాండ్ పర్యటనకు వెళ్లే ముందు ట్రంప్ మాట్లాడుతూ.. "మా ప్రతిపాదనే తిరస్కరిస్తారా?. వాళ్లకు(హమాస్) ఒప్పందం చేసుకోవాలనే ఆలోచన నిజంగా లేనట్లు ఉంది. వాళ్లు చావాలనుకుంటున్నారేమో. గాజాలో దాడులను ఉధృతం చేయండి. ప్రక్షాళన చేయండి?" అంటూ ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి పిలుపు ఇచ్చారాయన.హమాస్ ఒప్పందానికి సిద్ధంగా లేదు. ఎందుకంటే వారు శాంతికి కాకుండా హింసకు కట్టుబడి ఉన్నారు. ఇప్పుడు చివరి బంధీల వద్దకు వచ్చాం. వాళ్లు ఒప్పందం చేయాలనుకోవడం లేదు. వాళ్లను వేటాడాల్సిందే అని ట్రంప్ అన్నారు.ట్రంప్ తరఫున పశ్చిమాసియా దౌత్యవేత్త స్టీవ్ విట్కాఫ్.. ఇజ్రాయెల్- హమాస్ చర్చల నుంచి వెనక్కి తగ్గుతున్నట్లు ప్రకటించారు. ఆ మరుసటిరోజే ట్రంప్ విరుచుకుపడడం గమనార్హం. విట్కాఫ్ ప్రకారం.. ప్రస్తుతానికి ఈ చర్చల నుంచి అమెరికా వెనక్కి తగ్గుతోంది. శాంతి ఒప్పందం పట్ల హమాస్ అంతగా ఆసక్తి చూపించడం లేదు. కొత్త ?వ్యూహం కోసం దోహా నుంచి తిరిగి వాషింగ్టన్ వెళ్తునట్లు తెలిపారాయన.ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ.. హమాస్ పాలనను ముగించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలిస్తున్నామని తెలిపారు. అయితే.. హమాస్ నేత బాసెమ్ నైమ్ మాత్రం, చర్చలు నిర్మాణాత్మకంగా జరిగాయి అని పేర్కొన్నారు. విట్కాఫ్ వ్యాఖ్యలు కేవలం ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఒత్తిడి కలిగించేందుకు చేసినవని విమర్శించారు.

## పాలస్తీనాకు మద్దతుగా ఫ్రాన్స్

పారిస్: ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్ పాలస్తీనాకు మద్దతుగా నిలిచారు. ఆ దేశ సార్వభౌమత్వాన్ని ఫ్రాన్స్ గుర్తిస్తుందని మాక్రాన్ చెప్పారు. ఈ విషయాన్ని సెప్టెంబర్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో అధికారికంగా ప్రకటిస్తానన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. గాజాలో యుద్ధం ఆగిపోవడం, అక్కడి జనాభాను ఆకలి నుంచి రక్షించడమే ప్రస్తుతం మన ముందున్న అత్యవసర కర్తవ్యమని పేర్కొన్నారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులు జరిగిన వెంటనే ఆయన ఇజ్రాయెల్‌కు మద్దతు ఇచ్చారు. యూదు వ్యతిరేకతను ఖండించారు. ఆ తరువాతి కాలంలో గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం, రానురాను పెరిగిన సంక్షోభం పట్ల ఆయన తీవ్ర నిరాశ చెందారు. పాలస్తీనాను ఒక దేశంగా గుర్తిస్తామని గతంలో పలుమార్లు చెప్పిన ఆయన.. తాజాగా పునరుద్ఘాటించారు.

## మిస్ వరల్డ్ పోటీదారుల ఫోన్లను ట్యాప్ చేశారు

ట్యాప్ చేశారని సంచలన ఆరోపణలు చేశారు. భార్యాభర్తల ఫోన్లను ట్యాప్ చేయించి వింటున్నారని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు.ఫోన్ ట్యాపింగ్ సాధారణమేనని ఇటీవల ఢిల్లీలో రేవంత్ రెడ్డి అన్నారని ఆయన ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌ను సహజమని చెప్పిన ముఖ్యమంత్రిపై ఈడీ, సీబీఐ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులతో పాటు సొంత మంత్రుల ఫోన్‌లను కూడా ఆయన ట్యాప్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ఇదే సమయంలో ఆయన ముఖ్యమంత్రిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తమపై ఇలాగే నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఆయన ఎవరెవరితో తిరిగారో ఆ పదహారు మంది పేర్లు బయటపెడతానని హెచ్చరించారు. జూబ్లీహిల్స్, ఢిల్లీ, దుబాయ్‌లలో ఎక్కడెక్కడ ఉన్నావో అందరికీ తెలుసునని ఘాటుగా విమర్శించారు. చివరకు మిస్ వరల్డ్ పోటీదారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి బిగ్ షాక్ తగిలింది.ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..'రేవంత్ రెడ్డి నువ్వు ఇట్లనే నోటికొచ్చినట్టు మాట్లాడితే నువ్వు ఎవరెవరితో తిరిగావో ఆ 16 మంది పేర్లు బయట పెడతా.. నువ్వు జూబ్లీహిల్స్‌లో ఎక్కడ పడుకున్నావో, దుబాయిలో ఎక్కడ పడుకున్నావో, ఢిల్లీలో ఎక్కడ పడుకున్నావో నాకు అన్నీ తెలుసు.. నేను కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చాను.

## అది నా తప్పే.. ఇప్పుడు సరిదిద్దుతున్నాం

న్యూఢిల్లీ: తెలంగాణ కులగణనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి ప్రశంసలు గుప్పించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన చేయలేకపోయామని, అది ముమ్మాటికీ తన తప్పిదమేనని అన్నారాయన. ఢిల్లీ టాల్కటోరా ఇండోర్ స్టేడియంలో జరిగిన భాగిదారి న్యాయ సమ్మేళన్ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ.. నేను 2004 నుంచి రాజకీయాల్లో ఉన్నాను... ఇప్పుడు వెనక్కి చూసినప్పుడు, ఓ తప్పు చేశానని అర్థమవుతోంది. నేను ఓబీసీల హక్కులను రక్షించాల్సిన విధంగా రక్షించలేదు. అప్పట్లో మీ(ఓబీసీలనుద్దేశించి..) సమస్యలు లోతుగా అర్థం చేసుకోలేకపోయాను..మీ చరిత్రను, మీ సమస్యలను కొంచెం అయినా ముందే తెలుసుకుని ఉండినట్లైతే, అప్పటికే కుల గణాంకాలు నిర్వహించేవాడిని. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన ప్రభావం అర్థం చేసుకోలేకపోయాం. ఇది కాంగ్రెస్ పార్టీ తప్పు కాదు.. ముమ్మాటికీ నా తప్పు. ఇప్పుడు ఆ తప్పును సరిచేసేందుకు ప్రయత్నిస్తున్నాం" అని అన్నారాయన. ఓబీసీల చరిత్ర గురించి ఎవరైనా రాశారా?. పెద్ద పెద్ద వ్యాపారవేత్తల పేర్లు బయటికి తీయండి. అందులో ఒక్కరైనా ఓబీసీ ఉన్నారా? అదానీ ఒబీసీనా?. ఇంగ్లీష్‌ను వ్యతిరేకించేవారు తమ పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారు? అని ప్రశ్నించారాయన. తెలంగాణ కులగణన దేశానికే రోల్ మోడల్ అని పేర్కొన్న రాహుల్.. దేశవ్యాప్తంగా కులగణన జరగాల్సిందేనని ఉద్ఘాటించారు.ఇదే వేదికగా.. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, దేశ ప్రధాని నరేంద్ర మోదీపై విసుర్లు గుప్పించారు. "మోదీకి అంత సీన్ లేదు. ఆయనదంతా బిల్డప్పు మాత్రమే. అంత శక్తేం ఆయనకు లేదు. అవసరంగా అంత ప్రాధాన్యం ఇస్తున్నారు అంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

## తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు

రూ.4 వేల కోట్లు అవినీతి చేసి జైలుపాలయ్యారని ఎద్దేవా చేశారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం గోపాలపురంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఆయా గ్రామాల్లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైకాపా హయాంలో తెదేపా నాయకులు, కార్యకర్తలపై పెట్టిన కేసులపై విచారణ జరిపించి న్యాయం చేస్తామన్నారు.ఏపీ లిక్కర్ స్కామ్ కేసు రాష్ట్రంలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ కేసులో వైసీపీకి చెందిన కీలక నేతలు సైతం అరెస్ట్ అయి జైలు కు వెళ్తున్నారు.ఈ నేపథ్యంలో కూటమి నాయకులపై వైసీపీ శ్రేణులు తీవ్ర విమర్శలు కురిపిస్తున్నారు. తమ నేతలపై కక్ష సాధింపులకు పాల్పడుతూ అక్రమంగా కేసులు బనాయించి, అన్యాయం జైలుకు పంపుతున్నారంటూ విమర్శలు చేస్తున్నారు.

## కరేడు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు

భూసేకరణ కోసం ఎస్టీ మహిళలపై అక్రమ కేసులు పెడతారా? అని ప్రశ్నించారు. ముగ్గురు ఎస్టీ మహిళలను వెంటనే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు.వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ..'కరేడులో భూసేకరణ గ్రామ సభలను స్థానిక ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కరేడు గ్రామ ప్రజలను పోలీసులు, అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. భూసేకరణ పేరుతో మళ్ళీ హడావుడి చేస్తున్నారు. గ్రామంలోని ఎస్టీలను భయపెట్టి భూసేకరణ చేయాలని చూస్తున్నారు. గత భూసేకరణ గ్రామ సభలో అభ్యంతరం తెలిపిన ఒక మహిళ మీద అక్రమంగా కేసులు పెట్టించారుఈ కేసులో ముగ్గురు ఎస్టీ మహిళలను అర్ధరాత్రి అరెస్టు చేశారు. బలవంతపు భూసేకరణ కోసం ఎస్టీ మహిళలపై అక్రమ కేసులు పెడతారా?. ముగ్గురు ఎస్టీ మహిళలను వెంటనే విడుదల చేయాలి. ప్రజల అనుమతి లేకుండా భూసేకరణ చేస్తామంటే కుదరదు. బలవంతపు భూసేకరణ, అర్ధరాత్రి ఎస్టీ మహిళలను అరెస్ట్ చేయడంపై అసెంబ్లీలో లేవనెత్తుతాం' అని వ్యాఖ్యలు చేశారు.

### రష్యా చమురుపై ఈయూ ఆంక్షలు... భారతీయ షిప్పింగ్ కంపెనీలపై ఎఫెక్ట్

యూరోపియన్ యూనియన్ (ఈయూ) రష్యా చమురుపై విధించిన ఆంక్షలు భారతీయ షిప్పింగ్ కంపెనీలపైనా, భారతీయ నౌకా కెప్టెన్లపైనా ప్రభావం చూపుతున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కి చెందిన ఇంటర్‌షిప్పింగ్ సర్వీసెస్ హబ్ అనే షిప్పింగ్ కంపెనీకి చెందిన భారతీయ విభాగం ఈ ఆంక్షల వల్ల ప్రభావితమైంది. అంతేకాకుండా, క్రూడ్ ఆయిల్ ట్యాంకర్ కెప్టెన్ అభినవ్ కమల్‌పై కూడా ఈ ఆంక్షలు దెబ్బ పడింది.రష్యా క్రూడ్ ఆయిల్ లేదా పెట్రోలియం ఉత్పత్తులను రవాణా చేసే నౌకలకు కెప్టెన్ అభినవ్ కమల్ మెటీరియల్, సాంకేతిక మరియు ఆర్థిక సహాయం అందించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి ఈయూ ఆంక్షలు ఎదుర్కొన్న ఏకైక భారతీయ పౌరుడు ఆయనేఇక, ఇంటర్‌షిప్పింగ్ సర్వీసెస్ హబ్ సంస్థ రష్యన్ వ్యాపార కార్యకలాపాల్లో పాల్గొన్న నౌకలకు ఆశ్రయం కల్పించిందని ఆరోపణలు ఎదుర్కొంటోంది. యూరోపియన్ యూనియనేతర సంస్థలు ఇప్పటికీ ఇంటర్‌షిప్పింగ్ సర్వీసెస్ హబ్‌తో వ్యాపారం చేయగలిగినప్పటికీ, ప్రపంచ సముద్ర రంగం మరియు యూరోపియన్ యూనియన్‌ల మధ్య విస్తృత సంబంధాల కారణంగా కెప్టెన్ కమల్ గణనీయమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉంది.

## భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా వచ్చి చేరుతుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం ఉదయం ఏడు గంటల సమయానికి గోదావరి నీటిమట్టం 32.5 అడుగులకు పైగా నమోదైంది. నీటిమట్టం పెరుగుదల కారణంగా స్నాన ఘట్టాల వద్ద మెట్లు వరద నీటిలో మునిగిపోయాయి.ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహం కొనసాగితే భద్రాచలం వద్ద నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దుమ్ముగూడెం మండలం పరిధిలోని పర్ణశాల వద్ద నార చీరల ప్రదేశానికి వరద నీరు చేరడంతో పర్యాటకులను అనుమతించడం లేదు.చర్ల మండలంలోని తాలిపేరు జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. భద్రాచలం పట్టణంలోకి స్లూయిజ్‌ల ద్వారా వరద నీరు ప్రవేశించకుండా నిరోధించడానికి అధికారులు మోటార్లను ఏర్పాటు చేశారు.

# రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని మా ప్రభుత్వం నెరవేర్చింది

ఇంటింటికీ తిరిగి ప్రజల స్వీయ ధ్రువీకరణ పత్రంతో సేకరించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే దేశానికే రోల్‌మోడల్ అని అన్నారు.ఈ సర్వేకు సంబంధించిన 88 కోట్ల పేజీల డేటా తమ వద్ద ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో ఆమోదించిన బిల్లులపై..ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో గురువారం సాయంత్రం పార్టీ ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన సందర్భంగా సీఎం మాట్లాడారు. 'భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీ కుల గణనకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మేము అధికారంలోకి వచ్చిన తర్వాత 2024, ఫిబ్రవరి 4వ తేదీన ఈ మేరకు సర్వేను ప్రారంభించి 2025, ఫిబ్రవరి 5న అంటే ఏడాది కాలంలోనే పూర్తి చేశాం. అందుకే ఫిబ్రవరి 4ను తెలంగాణలో సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. కులగణన చేపట్టే సమయంలో అనేకమంది అగ్ర కులాల నాయకులు నా వద్దకు వచ్చి అభ్యంతరాలు, సందేహాలు వ్యక్తం చేశారు. కాలనుగుణంగా మార్పులకు అవకాశం ఇవ్వాలని నేను వారికి సూచించా. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 60 ఏళ్ల పాటు పోరాటాలు జరిగాయి. అనేక మంది అమరులయ్యారు. కానీ 2009, డిసెంబర్ 9న ప్రకటన చేయడంతో పాటు తెలంగాణ ఇచ్చి తెలంగాణ ప్రజల కలను సోనియాగాంధీ నెరవేర్చారు. అదే తెలంగాణలో కుల గణనపై రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని మా ప్రభుత్వం నెరవేర్చింది..' అని రేవంత్‌రెడ్డి చెప్పారు. 'బీజేపీ నాయకులు చెప్పినవి ఏవీ చేయరు. గాంధీ కుటుంబం చెప్పిన ప్రతి మాటను నిలుపుకుంటుంది. కుల గణనకు సంబంధించి మా ప్రభుత్వం 56 ప్రశ్నలతో ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తి వద్దకు వెళ్లి సమాచారం సేకరించింది. సర్వే ప్రకారం తెలంగాణలో బీసీలు 56.36 శాతం ఉన్నారు. 3.9 శాతం మంది తమది ఏ కులం కాదని ప్రకటించుకున్నారు. ఇది తెలంగాణలో సరికొత్త పరిణామం. వీరంతా ఎవరని.. సర్వే, స్వతంత్ర నిపుణుల బృందాలు పరిశీలించాయి. వాళ్లంతా ఇంగ్లీష్ అభ్యసించిన ఉన్నత విద్యావంతులని తేలింది. ఈ సర్వే ప్రకారమే మేము బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక బిల్లు, విద్యా, ఉపాధి అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మరో బిల్లు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించాం..' ముఖ్యమంత్రి తెలిపారు.'బీజేపీ తొలి నుంచి బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లీగల్లీ కన్వర్టెడ్ బీసీ. మేము కుల గణన చేపట్టబోమని రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంటులో చెప్పారు. రైతుల నల్ల చట్టాల విషయంలో రాహుల్ గాంధీ గళం విప్పిన తర్వాత మోదీ వాటిని రద్దు చేసి క్షమాపణ చెప్పారు. ఇప్పుడు రాహుల్‌గాంధీ మాట మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టిన తర్వాత కేంద్రం కుల గణనకు అంగీకరించింది. ఇదంతా రాహుల్ గాంధీ ఘనతే. మేము చేపట్టిన సర్వే దేశానికి రోల్ మోడల్. ఇది తెలంగాణ మోడల్. నేను దీనిని 'రేర్' (ఆర్ఏఆర్ఈ) మోడల్ అంటున్నా. ఆర్ఏఆర్ఈ..అంటే ఏమిటో నేను త్వరలో వివరిస్తా..' అని రేవంత్ అన్నారు. 'కుల సర్వే, బీసీ బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ సోనియాగాంధీ స్వహస్తాలతో నాకు లేఖ రాశారు. ఆ లేఖ నాకు నోబెల్, ఆస్కార్, జీవితకాల సాఫల్య పురస్కారాలతో సమానం. నేను ఈ స్థానంలో ఉన్నా లేకున్నా ఆ లేఖ నాకు ప్రత్యేకంగా మిగిలిపోతుంది..' అంటూ సీఎం భావోద్వేగానికి గురయ్యారు.

డిప్యూటీ సీఎం భట్టి పవర్‌పాయింట్ ప్రజంటేషన్

బీసీ రిజర్వేషన్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పార్టీ ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చి ప్రసంగించారు. మహేశ్‌గౌడ్ కార్యక్రమ సంధానకర్తగా వ్యవహరించారు. సమావేశంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, సీనియర్ నేతలు దిగ్విజయ్ సింగ్, జైరాం రమేశ్, కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు, స్వతంత్ర నిపుణుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీ విద్యావ్యవస్థలో సంస్కరణల జోరు

ఉండవల్లిలోని తన నివాసంలో పాఠశాల, ఇంటర్‌మీడియట్, ఉన్నత విద్యపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు.నిబంధనలకు అనుగుణంగా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఈ చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు మంత్రి లోకేష్ పలు ఆదేశాలు జారీ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠ్యపుస్తకాలు, కిట్లు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అంతేకాక, జూన్ 6 నుంచి డీఎస్సీ పరీక్షల నిర్వహణకు సన్నద్ధం కావాలని ఆదేశించారు. ఈ చర్యలు విద్యార్థులకు సకాలంలో సౌకర్యాలు అందేలా చేయడంతో పాటు ఉపాధ్యాయ నియామకాల్లో పారదర్శకతను నిర్ధారిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని పునఃప్రారంభించేందుకు కూడా మంత్రి లోకేష్ మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యావకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సమావేశంలో విద్యాశాఖలోని వివిధ అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.ఈ నిర్ణయాలు ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థలో కొత్త ఒరవడిని సృష్టించనున్నాయి. ఉపాధ్యాయుల బదిలీల నుంచి విదేశీ విద్యా అవకాశాల వరకు, మంత్రి లోకేష్ తీసుకున్న చొరవలు రాష్ట్రంలో విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. ఈ సంస్కరణలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మేలు చేయడంతో పాటు రాష్ట్ర విద్యా నాణ్యతను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కి చెందిన టీడీపీ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజును గోవా గవర్నర్‌గా నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన ఈ రోజు(శనివారం) ఉదయం గోవా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాధే ఇవాళ ఉదయం 11.30గంటలకు అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ తరుణంలో తాజాగా ఏపీ విద్యా, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి ఈరోజు(శనివారం) హాజరైనట్లు మంత్రి లోకేష్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. అశోక్ గజపతిరాజుని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌ని కూడా మర్యాద పూర్వకంగా కలిశానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.గురువులు తలుచుకుంటే విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే కాకుండా, సమాజాన్ని సైతం కదిలించవచ్చని నిరూపించిన ఘటన ఒకటి ఏపీలో చోటుచేసుకుంది.రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం నరసాపురం కు చెందిన ఇంగ్లీష్ టీచర్ శ్రీధర్ బొల్లేపల్లి ఓ నిరుపేద విద్యార్థికి బ్రెయిన్ సర్జరీ చేయించారు. ఫేస్‌బుక్‌లో ఉపాధ్యాయుడు శ్రీధర్ పెట్టిన పోస్ట్ చూసి దాతలు రూ.6 లక్షలు అందించారు. ఆయన ట్విట్టర్ వేదికగా ప్రశంసల వర్షం కురిపించారు.అంకితభావంతో బోధన, నిస్వార్థ సేవాకార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మార్గదర్శిగా నిలుస్తోన్న ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం నరసాపురం జడ్పీ హైస్కూల్ ఇంగ్లీష్ టీచర్ శ్రీధర్ బొల్లేపల్లికి మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ప్రమాదానికి గురైన ఓ విద్యార్థి బ్రెయిన్ సర్జరీ కోసం రూ.6 లక్షలు విరాళాలు పోగుచేసి ప్రాణాలు నిలిపిన ఆయనకు హ్యాట్సాఫ్ అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తాయని కేటీఆర్ భయపడుతున్నారు

కేటీఆర్ మాట్లాడుతున్న దాంట్లో నిజం లేదని సీఎం రమేశ్ స్పష్టం చేశారు. తనపై చేస్తున్న అసత్య ఆరోపణల పట్ల బహిరంగ చర్చకు తాను సిద్ధమనిస్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిపై బురద చల్లడం కోసం తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ,టీడీపీ కలిసి పోటీచేస్తాయన్న భయం కేటీఆర్ లో కనిపిస్తోందని అన్నారు. ఏపీలో జగన్ కు ఇంటి పోరు ఉన్నట్టే, కేటీఆర్ కు కూడా ఇంటి సమస్య ఉన్నట్టుందని సీఎం రమేశ్ వ్యాఖ్యానించారు. నాడు కవిత జైల్లో ఉన్నప్పుడు కేటీఆర్ ఢిల్లీలో నా ఇంటికి వచ్చిన సంగతి... కేసులు ఎత్తివేస్తే బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేస్తామని చెప్పిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ .. బీజేపీ ఎంపీ సీఎమ్ రమేష్ పై కీలక ఆరోపణలు చేశారు. కంచె గచ్చిబౌలి భూముల తనఖా వెనుక బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ఉన్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.భూములు తనఖాకు సహాయం చేసినందుకు సీఎం రమేష్‌కు ఫ్యూచర్ సిటీలో రేవంత్ రెడ్డి రూ.1600 కోట్ల రోడ్ల కాంట్రాక్టులు కట్టబెట్టారని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ బీజేపీ, కాంగ్రెస్ మధ్య అక్రమ సంబంధం అన్నారు. కేంద్ర సాధికారత కమిటీ రిపోర్టు పై ఇప్పటి వరకు బీజేపీ ఎందుకు చర్యలు తీసుకోలేదో, ఎందుకు మౌనంగా ఉందో తెలపాలని కేటీఆర్ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.అయితే కేటీఆర్ ఆరోపణలపై ఎంపీ రమేష్ ఈ రోజు ఓ మీడియాతో మాట్లాడుతూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని వార్నింగ్ ఇచ్చాడు. కంచ గచ్చిబౌలిలో పలు కంపెనీలు టెండర్లు వేశాయి. అందులో నాకు ఎటువంటి టెండర్లు రాలేదు. ఫ్యూచర్ సిటీలో వేసిన టెండర్లకు అన్ని నిబంధనల ప్రకారం.. రుత్విక్ కంపెనీకి టెండర్ వచ్చిందని క్లారిటీ ఇచ్చారు. టెండర్ల విషయంలో వాస్తవాలు తెలియకుండా కేటీఆర్ మాట్లాడుతున్నాడని, ఎవరితోనైనా దోస్తానా చేస్తే టెండర్లు ఇస్తారా అని ఎంపీ రమేష్ కేటీఆర్‌ను ప్రశ్నించారు.అలాగే కేటీఆర్ కవిత సహా బీఆర్ఎస్ నేతలు ఢిల్లీలోని తన ఇంటికి ఎందుకు వచ్చారో మర్చిపోయారా అని ప్రశ్నించారు. వారిపై వివిధ వ్యవహారాల్లో విచారణలు జరగకుండా చూడాలని కేటీఆర్ అడగడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులపై విచారణలు జరగకుండా చేస్తే.. పార్టీని బీజేపీలో విలీనం చేస్తానని తనతో చెప్పింది నిజం కాదా అని ఎంపీ రమేష్ ప్రశ్నించారు. కేటీఆర్, కవిత సహా బీఆర్ఎస్ నేతలు తన ఇంటికి వచ్చి అడిగినందుకే బీజేపీ పెద్దలతో మాట్లాడానని, బీఆర్ఎస్ పతనం అయిన పార్టీ కావడంతో.. పార్టీలో కలుపుకునేది లేదని బీజేపీ చెప్పిందని ఎంపీ రమేష్ సంచలన విషయాలను చెప్పాడు. బీఆర్ఎస్ విలీనానికి బీజేపీ ఒప్పుకోలేదని కక్షగట్టి.. కేటీఆర్ తనపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నాడు. కేటీఆర్ పదేళ్ల అధికారంలో ఉండి చేసినవన్నీ తనకు తెలుసని, మాల్దీవులు, అమెరికా ఎలా వెళ్లారో, ఏం చేశారో కూడా తెలుసని తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, వాటిని సీబీఐ, ఈడీకి ఇస్తానని ఎంపీ రమేష్.. కేటీఆర్‌ను హెచ్చరించారు.ఇండియా ఔట్ అన్న నోటి తోనే ప్రధాని మోదీకి గ్రాండ్ వెల్‌కమ్ చెప్పారు మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజు.ప్రధాని మోదీ పర్యటనలో కీలక ఒప్పందాలు జరిగాయి. భారత్-మాల్దీవుల మధ్య ఎల్లప్పుడు మంచి సంబంధాలే ఉన్నాయన్నారు ప్రధాని మోదీ. 60 ఏళ్ల నుంచి రెండు దేశాల మధ్య స్నేహం ఉందన్నారు. మాల్దీవులకు రూ. 4850 కోట్ల సాయాన్ని ప్రకటించారు. 72 సైనిక వాహనాలను బహుమతిగా ఇచ్చారు. ఏక్ పేడ్ కే నామ్ కార్యక్రమంలో భాగంగా ఇద్దరు చెట్లు నాటారు.మాల్దీవుల పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఆ దేశ అధ్యక్షుడు మహమ్మద్ మొయిజుతో విస్తృతస్థాయి చర్చలు జరిపారు.

# వివాదాస్పదంగా చిత్తూరు ఎస్పీ మణికంఠ వ్యవహార శైలి

కాలేశా తొలగింపుపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ ఆదేశాలతో ఎస్పీ మణికంఠ ఇలాంటి చర్యలు తీసుకోవడం కరెక్ట్ కాదని వ్యాఖ్యలు చేశారు.వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు భూమన కరుణాకర్ రెడ్డి తాజాగా మాట్లాడుతూ..'రెండు నెలలు క్రితం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేయికి ఫ్యాక్చర్ అయ్యింది. చేయి గాయం కారణంగా గన్ మెన్ కాలేశా ఔదార్యపూరితమైన పెద్దిరెడ్డికి సహాయం చేశాడు. జైలు పరిసర ప్రాంతాల్లో ఇతరులను ఎవరిని అనుమతించరు. అందుకే పెద్దిరెడ్డితో పాటుగా గన్‌మెన్.. మిథున్ రెడ్డి ఉన్న జైలుకు వెళ్లారు. మిథున్‌రెడ్డికి ఇంటి భోజనం తీసుకెళ్లే బ్యాగు, తల దిండును పెద్దిరెడ్డి మోయలేకపోవడంతో.. దాన్ని గన్‌మేన్ కాలేషా తీసుకెళ్లారు. దీనిపై ఆగ్రహించిన ఎస్పీ మణికంఠ.. కాలేషాను మూడు నెలల పాటు సస్పెండ్ చేశారు. ఇలా చేయడం సరికాదు.ఎస్పీ ఆఫీసు, బంగ్లాలో అనధికారికంగా ఎంతో మంది పని చేస్తున్నారు. తప్పు చేసిన వారిని క్షమించనని చెప్పిన ఎస్పీ మణికంఠ.. ఆదర్శంగా నిలవాలి. అనాధికారికంగా కానిస్టేబుల్స్‌తో ఎస్పీ కార్యాలయం, బంగ్లాతో పనిచేయిస్తున్నారు. ఎస్పీ వెంటనే వారిని తొలగించి ఆదర్శంగా ఉండాలి. ఆత్మ న్యూనత భావంతో పనిచేయకండి. కాలేశా సస్పెండ్ కరెక్ట్ అయినప్పుడు.. మిగతా వారిని కూడా సస్పెండ్ చేస్తారా?.ఇదిలా ఉండగా.. చిత్తూరు ఎస్పీ మణికంఠ వ్యవహారశైలి మరోమారు వివాదస్పదమయ్యింది. ఇప్పటికే చిత్తూరు జిల్లాలోని బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాన్వాయ్ రూట్ మ్యాప్ అప్పటికప్పుడు మారుస్తూ, ఆంక్షలు విధించిన ఎస్పీ.. తాజాగా రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని టార్గెట్ చేశారు. పెద్దిరెడ్డి గన్‌మేన్ కాలేషాను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మద్యం కేసులో అరెస్టయిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి రాజమండ్రి జైల్లో ఉండగా, రెండు రోజుల క్రితం ఆయనను పరామర్శించడానికి రామచంద్రారెడ్డి వెళ్లారు.ఇటీవల పెద్దిరెడ్డి చేయి విరగడంతో ఆయనకు శస్త్ర చికిత్స జరిగింది. ఈ నేపథ్యంలో మిథున్‌రెడ్డికి ఇంటి భోజనం తీసుకెళ్లే బ్యాగు, తల దిండును ఆయన మోయలేకపోవడంతో.. దాన్ని గన్‌మేన్ కాలేషా తీసుకెళ్లారు. దీనిపై ఆగ్రహించిన ఎస్పీ, కాలేషాను మూడు నెలల పాటు సస్పెండ్ చేశారు. మానవతాదృక్పథంతో బ్యాగు తీసుకున్నందుకు తనను సస్పెండ్ చేయడం తగదని కాలేషా వేడుకున్నా.. అధికారులు పట్టించుకోలేదని సమాచారం. ఇక గతేడాది జూలైలో ఎంపీ మిథున్‌రెడ్డి పుంగనూరు పర్యటన సందర్భంలో అక్కడ టీడీపీ శ్రేణులు అల్లర్లకు పాల్పడి, కార్లకు నిప్పంటించారు. మిథున్‌రెడ్డిపై రాళ్లు రువ్వారు. పరిస్థితి చేయిదాటడంతో మిథున్‌రెడ్డి గన్‌మేన్ గాల్లో మూడు రౌండ్ల కాల్పులు జరిపారు.

# 42 శాతం రిజర్వేషన్లతో నిజమైన బీసీలు నష్టపోతారు

కాంగ్రెస్ మోసం చేయాలని చూస్తున్నదని ఆరోపించారు. వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు ముస్లింలకు బీసీ-ఈ పేరుతో 4 శాతం రిజర్వేషన్లు కల్పించారని.. ఇలాంటి రిజర్వేషన్లు చెల్లవని హైకోర్టు రెండుసార్లు తీర్పునిచ్చినా సుప్రీంకోర్టుకు వెళ్లి మరీ స్టే తెచ్చుకుని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు ముస్లింలకు 4 నుంచి 10 శాతానికి పెంచి.. బీసీలకు అన్యాయం జరిగేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్నదని ఆరోపించారు.

రాహుల్‌ది ఏ సామాజికవర్గం?

కులగణన పేరుతో బీసీ జనాభాను భారీగా తగ్గించే ప్రయత్నం చేసిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. 56 శాతం బీసీలని చెబుతూ.. వారిలో ముస్లింలను 10 శాతం చూపించిందని.. నిజమైన బీసీలు 46 శాతం మాత్రమే ఉన్నారని చెబుతున్నదని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఎవరికి లబ్ధి చేకూర్చేలా నిర్ణయాలు తీసుకుంటున్నదో కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో చేతి వృత్తులపై ఆధారపడి పనిచేసే కులాలకు మాత్రమే రిజర్వేషన్లు అందించారని.. పీఎం నరేంద్రమోదీ తీసుకొచ్చిన 10 శాతం ఈబీసీ రిజర్వేషన్లలోనూ ముస్లిం వర్గాలు లబ్ధి పొందే అవకాశం ఉందని అన్నారు. మళ్లీ బీసీ రిజర్వేషన్లతో కలిపి ముస్లింలకు రాజ్యాంగ విరుద్ధంగా 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్ల పేరిట కుట్ర పన్నిన విషయం తెలిసిందేనని.. 150 మున్సిపల్ డివిజన్లు ఉంటే.. 50 సీట్లు బీసీలకు రిజర్వ్ చేశారని.. అందులో బీసీయేతరులైన మజ్లిస్ పార్టీకి చెందిన వారే గెలిచారని తెలిపారు. బీసీలను ఏదో ఉద్ధరించామన్నట్టు ఢిల్లీలో రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ భుజాలు చరుచుకుంటున్నారని ఎద్దేవా చేశారు.వేల కోట్లకు పడగలెత్తిన ఒవైసీ లాంటి వ్యక్తులతో మధ్యతరగతి బీసీ పేద కులాల నాయకులు ఎన్నికల్లో పోటీపడి గెలిచే అవకాశం ఉన్నదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లాగా బీసీలకు అన్యాయం చేసేలా తూతూమంత్రపు సర్వేలు చేయబోమని.. తాము చేపట్టే కులగణన రాజ్యంగ బద్ధం చేసి, భవిష్యత్తులో బీసీలకు న్యాయం చేస్తామని చెప్పారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో వరుసగా కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోతున్నదని.. వరుసగా మూడోసారి కూడా రాహుల్ గాంధీని దేశ ప్రజలు తిరస్కరించారని అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఓడిపోవడం ఖాయమని.. వంద మంది రాహుల్ గాంధీలు కాదు.. వెయ్యి మంది రేవంత్‌రెడ్డిలు వచ్చినా కాంగ్రెస్ గెలుపు అసాధ్యమని అన్నారు. రాహుల్‌గాంధీ ఏ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తో చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధానమంత్రిపై దిగజారిన వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని.. ఆయన నామినేటెడ్ ప్రధాని కాదు.. మూడుసార్లు ఆయనపై నమ్మకంతో ప్రజలు అధికారాన్ని అందించిన విషయం గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే పనికి రానిదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం చెబుతున్న 42 శాతం రిజర్వేషన్లతో నిజమైన బీసీలు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల విషయంలో డొంకతిరుగుడు ప్రచారంతో సీఎం రేవంత్‌రెడ్డి, ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీలు బీసీలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఢిల్లీలో కిషన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. తాము రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగ బద్ధమైనవి కాకుండా ఇచ్చిన రిజర్వేషన్లను రద్దు చేస్తామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ తూతూమంత్రంగా చేసినట్టు తాము దేశవ్యాప్తంగా చేపట్టబోయే కులగణన ఉండదన్నారు. రాజ్యాంగబద్ధమైన కులగణన చేసి, భవిష్యత్‌లో బీసీలకు న్యాయం చేస్తామని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్ల పేరుతో ఎంఐఎం పార్టీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన షబ్బీర్ అలీ, అజారుద్దీన్ వంటి వారికోసమే రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటున్నారని ఆరోపించారు.

అఖండ భూమి

ఆదివారం 27-07-2025

## ఓబిసి జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

ప్రభుత్వ విప్ బీర్ల పిలుపు...



**ఆలేరు జూలై 26 (అఖండ భూమి న్యూస్):** ఆగస్టు 7న గోవాలో నిర్వహించే అఖిలభారత ఓ బి సి పదవ మహాసభలను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి 163 బైపాస్ లో గల న్యూ వివేరా హొటల్ లో బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి ఆధ్వర్యంలో చలో గోవా గోడ ప్రతుల ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మహాసభలను విజయవంతం చేసి, బీసీల ఐక్యతను చాటి చెప్పాల్సిన ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు పేరపు రాములు, జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ సాంబేష్, భువనగిరి నియోజకవర్గ బీసీ నాయకులు సాబాన్కర వెంకటేష్, వలిగొండ మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, మీరు గొప్ప మండల అధ్యక్షులు అశోక్ చారి, బీబీనగర్ మండల నాయకులు ధర్నాబోయిన మహిపాల్, బిసి కుల సంఘాల ముఖ్య నాయకులు ఎరుకల హేమెంధర్ గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, బంగారపు బిక్షపతి గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, యనగండ్ల సుధాకర్, సామాజిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో కార్గిల్ విజయ్ దివస్

చరిత్రాత్మక సంఘటనను స్మరించుకున్న ప్రిన్సిపాల్,అధ్యాపకులు,సిబ్బంది

సైనిక అమరవీరులను గుర్తు చేసుకుంటూ మౌనం పాటింపు

నెహ్రూ యువ కేంద్రం,ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో..



**బెల్లంపల్లి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని శనివారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ%ు%పీజీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం అలాగే ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.కార్గిల్ యుద్ధంలో పోరాడి అమరులైన సైనికులను స్మరించుకుంటూ మౌనం పాటించారు.దేశం అందుకున్న విజయాన్ని గుర్తు చేసుకుంటూ వేడుక నిర్వహించారు.

### సైనికుల పోరాటానికి సెల్యూట్

కళాశాల ప్రిన్సిపల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ... 1999 మే 3న ప్రారంభమైన కార్గిల్ పోరాటం 60రోజుల పాటు కొనసాగి అదే సంవత్సరం జూలై 26న విజయంతో ముగిసిందని తెలిపారు.ఈ పోరాటంలో 527 మంది సైనికులు వీర మరణం పొందారని గుర్తు చేశారు.వారి త్యాగానికి, వారి కుటుంబ సభ్యుల ధైర్యానికి మనమంతా రుణపడి ఉంటామని అన్నారు.ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని ప్రేరణను కలిగిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గజెల్లి మోహన్,అసిస్టెంట్ ప్రొఫెసర్లు అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**యాదగిరిగుట్ట జూలై 26 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాల్లో శనివారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మండలంలోని రాళ్ల జనగాం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి. విద్యుత్ ట్రాన్స్ఫర్ ను ప్రారంభించారు. తదనంతరం మండలంలోని జంగంపల్లి గ్రామంలో సిసి రోడ్లు,అంతర్గత ఉరుకు కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మల్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సిసిరోడ్డు, కమ్యూనిటీల్ హాల్, అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సైదాపూర్ గ్రామంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. మాసాయిపేట గ్రామంలో సీసీ రోడ్డు, అంతర్గత మురుగు కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గౌరాయిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు. అంతర్గత మురుగు కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. యాదగిరిగుట్ట మండలంలోని సాధువెల్లి గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాచారం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## మందుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం



**ఆలేరు జూలై 26 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాదులోని హయత్ నగర్, కుంట్లూరు రోడ్డు సమీపంలో ఉప్పుల మత్స్యగిరి, మొర్రి మల్లేష్, మెండు మల్లేష్, కంబాలపల్లి కృష్ణులు సంయుక్త గా ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ హౌస్ ఫార్మసీ %ు% క్లినిక్ ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశాల వైపు మొగ్గుచూపడం గొప్ప పరిణామం అని అన్నారు. స్వయం ఉపాధితో శుభత ఎదగడంతో దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. స్వయం ఉపాధి రంగాలలో యువతకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, రామన్నపేట కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి, నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ పారిశ్రామికవేత్త విద్యాదాత లిశ్రీ ఏనుగు దయానంద రెడ్డి లిచిట్టాపూర్



**బాల్కొండ నియోజకవర్గం జూలై 26 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల్ బడా భీమ్గల్ గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు లి సైన్స్ ల్యాబ్ మెటీరియల్ అందించరు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తరపున వందనాలు ,కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో బడా భీంగల్ ప్రధానోపాధ్యాయులు కృష్ణ స్వామి, మరియు నీలారాణి, వై శ్రీధర్, శ్రీనివాస్, శ్యామ్, సురేఖ, ఉషారాణి, భూపతి బడా భీంగల్ సర్వ సమాజ్ అధ్యక్షుడు మోర్తాడ్ లింబాద్రి గ్రామ కమిటీ సభ్యులు సాయిబాబా గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## అనీమియా బాధితుడికి బి పాజిటివ్ రక్తం అందజేత..

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో రాములు (58) అనీమియా వ్యాధితో బాధపడుతుండడంతో వారి కుటుంబ సభ్యులు కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ ను సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని సలీమ్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని,రక్తదాతకు అభినందనలను ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య పెరిగిందని,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి ప్లేట్ లెట్స్ అందజేయడానికి నిరంతరంగా ప్రయత్నిస్తున్నామని అన్నారు.

## ప్రజా ఉద్యమాలే ఊపిరిగా జీవించిన ఎట్టయ్య పోరాటాలు మరువలేనివి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం....





**ఆలేరు జూలై 26 (అఖండ భూమి న్యూస్):** తన యావత్ జీవితం ప్రజా ఉద్యమాలకే అంకితం చేస్తూ, ఎందరినో నాయకులుగా తీర్చిదిద్దిన ఆలేరు మండల ప్రజా పరిషత్ తొలి అధ్యక్షులు, సిపిఎం సీనియర్ నాయకులు సుదగాని ఎట్టయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకుని, నేటి పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రజలను సమీకరించి తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వారికి సభ్యులు కల్లూరి మల్లేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామంలో సుధాగాని ఎట్టయ్య 17వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్ అధ్యక్షత వహించగా సీనియర్ నాయకులు సుదగాని సత్య రాజయ్య పార్టీ జెండాను ఎగురవేశారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆలేరు ప్రాంతం తో పాటు భువనగిరిలో సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం ఆయన ఎంతగానో సేవలు చేశారని గుర్తు చేశారు. వెట్టి చాకిరీ, పెత్తందారి దొరల ఆఘాయిత్యాలకు వ్యతిరేకంగా నికరంగా నిలబడి అనేక పోరాటాలు నిర్మించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఆలేరు ప్రాంతంలో దొరలు వ్యవసాయ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న తరుణంలో ఆయన కార్మికులకు అండగా నిలబడి, దొరలకు వ్యతిరేకంగా పోరాడి వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెంచాలని వీధి నాటకాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజల కోసం పనిచేసిన నాయకుడు అని కొనియాడారు. తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికలలో ఆలేరు ఎంపీపీగా సిపిఎం పార్టీ అభ్యర్థిగా విజయం సాధించి, ఆలేరు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, ఇలాంటి లాభాపేక్ష, బందు ప్రీతి, అవినీతి, స్వార్థపూరిత ఆలోచన లేకుండా నిరంతరం తన పదవిని ప్రజల కోసం, సమాజంలోని అట్టడుగు వర్గాల శ్రేయస్సు కోసం వినియోగించిన ప్రజా నాయకులు అని చెప్పారు. తాను చిన్నతనంలోనే ఎర్రజెండా వైపు ఆకర్షితులై, తన యావత్ జీవితం ఎర్ర జెండా నీడలో జీవిస్తూ కార్మికులు, కర్షకులు, పేదలను ఐక్యం చేసి అనేక భూ పోరాటాలు నిర్మించి, భూములను పేదలకు పంచిన చరిత్ర ఆయనకు ఉందని గుర్తు చేశారు. ఆలేరు పట్టణంలోని భారత్ నగర్, బీసీ కాలనీ, బీరప్ప గుడి సమీపంలో పేదలకు ఇండ్ల స్థలాలను అందించేందుకు ఆయన ప్రజలను ఐక్యం చేసి, పోరాటాలు నిర్వహించి, పాలక ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి, పంచిపెట్టిన గొప్ప చరిత్రను సొంతం చేసుకున్నారని తెలిపారు. ఆయన పోరాటాలను ఆదర్శంగా తీసుకొని నేటి పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సంఘటితం చేసి, ప్రజా పోరాటాలను నిర్మించి, సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుధగాని ఎట్టయ్య సతీమణి చంద్రకళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ గౌడ్, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కారే రాజు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలగాని జయరాములు గౌడ్, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్, శర్బనాపురం మాజీ సర్పంచులు సైదాపురం నరసయ్య, సీత శ్రీహరి, సుధా గాని నరసమ్మ, సీనియర్ పాత్రికేయులు సిరిగిరి స్వామి, నాయకులు గడ్డమీది యాదగిరి, వర్దేమాన్ బాలరాజ్, బుగ్గ ఎర్రయ్య, సుధగాని నరేందర్, తాళ్లపల్లి గణేష్, చెక్క పరుశరాములు, రాచర్ల సిద్ధులు, అంగడి నరేష్, సుధాగాని మల్లేష్, అంగడి శ్రీను, కలమ్మ, లక్ష్మీ, పెంటమ్మ, మనమ్మ, బిక్షపతి, నరసింహారావు, బాబు, తదితరులు పాల్గొన్నారు....

## నేడు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ప్రాంతంలో జరుగు సంస్మరణ సభను విజయవంతం చేయండి!




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి యూ సి సి ఆర్ ఐ ఎం-ఎల్ పార్టీ: అంబాల మహేందర్

**బెల్లంపల్లి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు విప్లవపంద నిర్మాతలు,భారత విప్లవ రథసారథులు అయిన కామ్రేడ్స్ దేవులపల్లి వెంకటేశ్వరరావు (1917-1984)తరిమెల నాగిరెడ్డి (1917ు1976) గారెలు ఇద్దరు జులై నెలలోనే అమరులైనారు.ఈ ఇద్దరు నాయకులు కూడా తమ రాజకీయ జీవితాన్ని విద్యార్థి దేశ నుండే ప్రారంభించారు.నాలుగు దశబ్దాలకు పైగా అనేక ఆటుపోట్లను,నిర్బంధాలను ఎదుర్కొంటూ తమ జీవితం చిట్టచివరి వరకు విప్లవకారులుగా కొనసాగి, రహస్య జీవితంలోనే అమరులైనారు. వారి మొక్కవోని దీక్ష ఈనాటి యువతరానికి ఆదర్శప్రాయమైనది.కామ్రేడ్స్ డివి,టిఎన్ కు మార్క్సిజం ులేని నిజయమావో ఆలోచన విధానాన్ని తమ సిద్ధాంతంగా స్వీకరించారు.కామ్రేడ్ డివి ఆ సిద్ధాంతాన్ని భారత దేశ నిర్దిష్ట పరిస్థితులకు అనువయించి భారత దేశ ప్రజల పోరాటాలను విశ్లేషించి,సమీక్షించి భారత విప్లవపందను రూపొందించారు. ఈ తంతాను మితవాద,అతివాద పెడదునుల నుండి పరిరక్షించారు.ఈ సందర్భంగా మార్కెట్ ఇజం-లేని నిజయమావో ఆలోచన విధానాన్ని భారతదేశ పరిస్థితులకు అన్వయించి సరైన వ్యాఖ్యానం చేశారు.కామ్రేడ్ టిఎన్ ఈ మౌలిక పంతను ఈ వాక్యాలనలను బలపరిచారు.ఇది మార్గంలో భారత విప్లవం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మార్క్సిజంలేని నిజయమావో ఆలోచన విధానాన్ని వర్తింప చేస్తూ తనదైన శైలిలో వ్యాఖ్యానం చేశారు.ఈ ఇద్దరు మహా నాయకులు చేసిన ఈ కృషి అంతా కమ్యూనిస్టు విప్లవకారులకు శిరోధార్యం. ఈ పంతాను రూపొందించి అనేక దశాబ్దాలు గడిచినప్పటికీ వారి బోధనలు ఈనాటికీ కమ్యూనిస్టు విప్లకారులకు మార్గదర్శకంగానే ఉన్నాయి. పాలకవర్గాలు ప్రజలను తప్పుదారి పట్టించడానికి రకరకాల కొత్త పద్ధతిలో, ఎత్తుగడలను అనుసరిస్తారని,దేశకాల పరిస్థితులలో,ప్రజల చైతన్యంలో,ప్రజా పోరాటాలలో అనేక మార్పులు వస్తాయని,ఈ విధంగా మారిన, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విప్లవకారులు తమ అవగాహనలో, ఆచరణలో అవసరమైన మార్పులను చేసుకుంటూ విప్లవద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని ఆనాడే వారు స్పష్టం చేశారు.ఈ దృష్టితోనె వారు భారత విప్లవానికి తగిన కార్యక్రమం,ఎత్తుగడల అంతాలతో కూడిన మౌలిక పంతం రూపొందించారు.ఈ మధ్యకాలంలో అనేక మార్పులు సంభవించినప్పటికీ అన్ని మౌలిక అంశాలలో ఈ పంథా నేటికీ సజీవంగా నిలబడి ఉంది.శరవేగంగా మారిపోతున్న జాతీయ,అంతర్జాతీయ పరిస్థితులను, రాజకీయాలను అవగాహన చేసుకోవడానికి,విప్లవ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి కమ్యూనిస్టు విప్లవకారులకు వారు అందించిన ఈ ఈ పంథా దికుచిగా ఉంది.విప్లొ కార్లో మని చెప్పుకుంటున్న కొందరు దేశకాల పరిస్థితులు మారిపోయాయని చెప్పి విప్లవ కార్యక్రమాన్ని ఎత్తివేస్తున్నారు. పాలకవర్గాల భ్రమలలో కొట్టుకుపోతూ అవకాశవాద విధానాలతో వివిధ రూపాలలో ఆయా పాలకవర్గ పార్టీల తోకలుగా మారిపోతున్నారు.ఇది విప్లవ వ్యతిరేక మార్గమే గాని విప్లవకారుల మార్గం ఎన్నటికీ కాజాలదు.అనేక ప్రపంచంలో సామ్రాజవాద వ్యవస్థను కాపాడుతున్న ప్రధాన శక్తి ఆమెరిక అగ్రరాజ్యమే. ప్రపంచాధిప త్యా కాంక్షతో ఉక్రెయిన్,గాజా,ఇరాన్ లతో పాటు పశ్చిమ సీయాలో పలు దేశాల్లో యుద్ధాలను ప్రేరేపించి,రగిలించింది ఈ అగ్రరాజ్యమే.అమెరికా అగ్రరాజ్య ఆదిపత్యం నుండి స్వతంత్రాన్ని కోరుతున్న శక్తుల నుండి తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కోవటంతో అమెరికా ఈ యుద్ధాల ఊగులోకి దిగబడింది. మరోవైపు దాని ఆర్థిక వ్యవస్థ అప్పుల పాలై తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ప్రపంచ దేశాలన్నింటి ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి తమ దేశ ప్రజలపై పదుల వేల కోట్ల డాలర్ల పన్నులను వేసి ఈ సంక్షోభం నుంచి బయటపడాలని మొత్తం ప్రపంచ దేశాలు అన్నిటిపై దిగుమతి సుంకాలను ఏకపక్షంగా విధించి టారీఫ్ యుద్ధాన్ని ప్రకటించింది.అభివృద్ధి చెందిన,అభివృద్ధి చెందుతున్న దేశాలతో కూడుకున్న దాదాపు అన్ని ఇతర దేశాలు ఈ ఏకపక్ష టారిఫ్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు అమెరికా ప్రజలలో ఈ అభివృద్ధి నిరోధక నిరంకుశ విధానాల పట్ల వ్యతిరేకత తీవ్రస్థాయికి చేరి దేశవ్యాప్త ఆందోళనల రూపం తీసుకున్నది.ఈ పరిమాణాన్ని అమెరికా అగ్రరాజ్య సంక్షోభానికి, సామ్రాజ వాద వ్యవస్థ పతన వ్యవస్థకు అద్దం పడుతున్నాయి.మరోవైపు సోషలిస్ట్ చైనా బలమైన రాజకీయ ఆర్థిక,మిలటరీ శక్తిగాను,అత్యున్నత స్థాయి సాంకేతిక శక్తి కలిగిన అధునిక వ్యవస్థ గాను ముందుకు వచ్చింది.ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ రాజకీయ స్వతంత్రాన్ని కాపాడుకోవడానికి జాతీయ ఆర్థిక వ్యవస్థలను అభివృద్ధి చేసుకోవటానికి కావలసిన అండదండలను సోషలిస్ట్ చైనా అందిస్తున్నది.అమెరికా అగ్రరాజ్య ఆదిపత్య వాదాన్ని,యుద్ధాలను వ్యతిరేకించి స్వతంత్రంగా అభివృద్ధి చెందాలనుకునే దేశాలన్నిటికీ స్ఫూర్తినివ్వటమే కాక,అపారమైన సహాయ సహకారాలను అందిస్తున్నది. ఈ విధంగా ప్రపంచంలో శాంతి సాధనకు, అభివృద్ధి పథంలో ముందుకు సాగటానికి మారుపేరుగా సోషలిస్ట్ చైనా మారింది. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి నాయకత్వంలోని ఎన్.డి.ఏ.ప్రభుత్వం అమెరికా అనుకూల సామ్రాజవాద అనుకూల విదేశాంగ విధానాన్ని అనుసరిస్తున్నది.పచ్చిమాసియాలో పాలస్తీనా ప్రజలపై,ఇతర పురుగు దేశాలపై అమెరికా వత్తాసుతో ఇజ్రాయిల్ ప్రభుత్వం సాగిస్తున్న మరణకాండను ప్రత్యక్షంగాను,పరోక్షంగాను మోడీ ప్రభుత్వం బలపరుస్తున్నది. ఇటీవలే ఇరాన్ పై ఇజ్రాయిల్,అమెరికా దేశాలు జరిపిన యుద్ధాన్ని ఖండించ నిరాకరించింది.తటస్థ వైఖరి పేరుతో అమెరికా,ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని బలపరచడమే ఇది. ప్రపంచమంతా అమెరికా ఏకపక్ష టారిఫ్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తుంటే,మొత్తం ప్రపంచ ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా అమెరికా అగ్రరాజ్యంతో కుమ్మక్కై తన స్వప్రయోజనాలను నెరవేర్చుకోవాలని మోదీ ప్రభుత్వం ప్రయత్నించింది.అమెరికా అగ్రరాజ్యం తన డిమాండ్లను రెట్టించగా నవ్వుల పాలయ్యింది.మరోవైపు దక్షిణాసియాలోని పరుగు దేశాలన్నిటిపై తన పెత్తనాన్ని వృద్ధె ప్రాంతీయ ఆధిపత్య వాద విధానాన్ని అనుసరిస్తున్నది. పహల్గం టెర్రరిస్టు సంఘటనను సాకుగా చూపి పొరుగు దేశమైన పాకిస్తాన్పై దురహంకారంతో యుద్ధ చర్యలకు దిగింది.ఈ ప్రాంతీయ ఆదిపత్యాన్ని పొరుగు దేశాలన్నీ వ్యతిరేకించి తమ స్వతంత్రాన్ని కాపాడుకున్నాయి. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న జాతీయ, అంతర్జాతీయ విధానాల ఫలితంగా దేశంలో సామ్రాజవాద విదేశీ పెట్టుబడి బాగా లాభపడుతున్నది.బడా పెట్టుబడి దారి వర్గాలకు చెందిన కొందరు కోటానుకోట్లగా పడగలెత్తుతున్నారు. భూస్వామ్య వర్గం మరింతగా బలపడుతున్నది. అధిక ధరలు, నిరుద్యోగం,పేదరికం లాంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.దేశమంతటా నిరంకుశ చట్టాలతో ప్రజలు అణిచివేతను ఎదుర్కొంటున్నారు.దీనికి తోడు దేశంలో విశాల ప్రాంతాలలో పోలీసు,మిలటరీ పాలన సాగుతున్నది.ఈ విధంగా దేశంలో అప్రకాటిత ఎమర్జెన్సీ పాలన సాగుతున్నది.ఒక మాటలో చెప్పాలంటే గత 11 ఏళ్ల బిజెపి ప్రభుత్వ పాలనలో ప్రజల మౌలిక సమస్యలు ఏవి పరిష్కరించపోగా,వారు తీవ్రమైన దోపిడీకి, అంచివేతకు గురవుతున్నారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా భూస్వామ్య, విదేశీ, బడ పెట్టుబడి దారి దోపిడి అనుకూల విధానాలనే అనుసరిస్తున్నది. ఫలితంగా రాష్ట్ర ప్రజలు అనేక బాధలకు గురవుతున్నారు. సంక్షేమ పథకాలు ఎన్ని ప్రవేశపెట్టిన పేదరికం,నిరుద్యోగం, దున్నేవానికి భూమి లాంటి ప్రజల మౌలిక సమస్యలేవీ పరిష్కారం కావడం లేదు. భూములు లేక,చేసుకోవటానికి పని లేక, అధిక ధరలతో,నిరుద్యోగంతో సామాన్య ప్రజలు దుర్భార జీవితాలను గడుపుతున్నారు.పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడకుండా ఈ సమస్యలేవీ పరిష్కారం కావు. భూస్వామ్య వర్గానికి,బడ పెట్టుబడి దారి వర్గానికి, సామ్రాజవాదానికి సేవ చేస్తున్న ఈ పాలకవర్గాలు ప్రజల సమస్యలను పరిష్కరించవు.భూస్వామ్య విధానాన్ని రద్దు చేసి దున్నేవారికి భూమిని సాధించే వ్యవసాయ విప్లవం ద్వారా, సామ్రాజ్యవాద దోపిడీని రూపుమాపే విప్లవ కార్యక్రమం ద్వారా మాత్రమే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం అవుతాయని కామ్రేడ్స్ డివి,టి యన్ లు మార్గం చూపించారు.వారు చూపిన విప్లవ పంతను అవగాహన చేసుకుని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అన్వయింప చేసుకుని ఆవిప్లవ కార్యక్రమాన్ని అమలు చేయటమే ఈనాడు మన ముందున్న కర్తవ్యం. భూమి, స్వాతంత్ర్యం,ప్రజాస్వామ్యం నినాదాలతో కమ్యూనిస్టు విప్లకారుల నాయకత్వంలో సాగే విప్లవోద్యమమే దీనికి సరైన మార్గం.ప్రజలు ఈ బాటలో ముందుకు సాగాలని జులై నెల సందర్భంగా ఇదే కామ్రేడ్స్ డివి,టీ యాలకు మనమందించే నివ్వాలి.

## తెరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సినారె పురస్కారానికి ఎంపిక

-హర్షం వ్యక్తం చేసిన భీంగల్ రచయిత కంకణాల రాజేశ్వర్

**బాల్కొండ నియోజకవర్గం జూలై 26 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ఒక కార్యక్రమంలో కంకుణాల రాజేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ కవి, వృత్తి రీత్యా కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కామారెడ్డి సమీపంలో గల మాచారెడ్డి మండలంలోని ఫరీదుపేట గ్రామానికి చెందిన డాక్టర్ వి. శంకర్ సినారె సాహిత్య పురస్కారానికి ఎంపిక కావడం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని ప్రముఖ కవి, కొరవి గోపరాజు సాహిత్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కంకణాల రాజేశ్వర్ శుక్రవారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ... యాదాద్రి భువనగిరి జిల్లా రచయితల సంఘం, భువనగిరి జిల్లా పరిధిలోగల సాహిత్య సంస్థల సహకారంతో ఈనెల 27 ఆదివారం భువనగిరి రైల్వే స్టేషన్ దగ్గర (పాత వివేరా హొటల్ ఎదురుగా) గల ఎస్. ఎల్. ఎన్.ఎస్ డిగ్రీ, పీ.జీ కళాశాల ఆడిటోరియంలో ఉదయం 10:00 నుండి సినారె జయంతి ఉత్సవాల్ని నిర్వహించనున్నారు. ప్రముఖ కవి, నంది అవార్డు గ్రహీత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి సభాధ్యక్షతన జరిగే సినారె 94 వ జయంత్యుత్సవాల్లో ఈ పురస్కారం కార్యక్రమ ముఖ్య అతిథి,




తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కూనూరు లక్ష్మణ్ అమృత హస్తాలతో అందజేసే సినారె పురస్కారాన్ని డాక్టర్ వి. శంకర్ అందుకోనున్నారు. శంకర్ స్వస్థలం ఫరీదుపేట. నివాసం కామారెడ్డి. డాక్టర్ వి. శంకర్ కలం నుండి జాలువారిన ఫరీదుపేట – తెలంగాణ బతుకు చిత్రం, తెలంగాణ (డాక్యుమెంటరీ), సమైక్యవాదుల నూటా పదకొండు అబద్ధాలు, అపోహలు – అసలు నిజాలు, నిజామాబాద్ జిల్లా కవిత్వం మున్నగు గ్రంథాల్ని రచించారని అన్నారు. వీరి విశిష్ట సాహిత్య సేవలకు మహాకవి డాక్టర్ సినారె సాహిత్య పురస్కారం లభించడం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సాహితీవేత్తలు, సాహిత్యకారులు, తెలంగాణ రచయితల సంఘానికి,కవి మిత్రులకు




గర్వంగా ఉందని కంకణాల రాజేశ్వర్ అన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు షురూ.. సెప్టెంబరు 30లోపు ఫినిష్..!

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు షురూ. సెప్టెంబరు 30లోపు ఫినిష్ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సన్నద్ధమవుతోంది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసింది. బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సిబ్బంది, ఇతర సామగ్రి వివరాలను నిర్ణీత నమూనాలో సమర్పించాలని సూచించింది. ఓటర్ల జాబితా, విడతల వారీ ప్రణాళికను సిద్ధం చేయాలన్న ఎస్ఈసీ.. సెప్టెంబరు 30 లోపు ఎన్నికలు పూర్తి చేయాలని స్పష్టం చేసింది. దీంతో జిల్లా యంత్రాంగాలు ఎన్నికల నిర్వాహణకు సన్నాహాలను ప్రారంభించనున్నాయి.

అఖండ భూమి

ఆదివారం 27-07-2025

# ప్రభుత్వ పథకాల అమలు కోసం జిల్లాకు ఒక ప్రత్యేక అధికారి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంవివిధ కార్యక్రమాల ప్రగతి వివిధ పథకాల అమలు గురించి ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగింది కామారెడ్డి జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన రాజీవ్ హనుమంతు ఈరోజు జిల్లా పర్యటనలో భాగంగా బిక్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవల గురించి వైద్యులు వైద్య సిబ్బంది పనితీరు గురించి రాజీవ్ హనుమంతు సమీక్షించారు ఆసుపత్రిలో ఉన్న వివిధ విభాగాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు ఆసుపత్రిలో గల ఇన్ పేషెంట్ వార్డు ఫార్మసీ గది ప్రసూతి గది లాబరేటరీ విభాగాన్ని తనిఖీ చేశారు ఎన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు ఏ విధంగా చేస్తున్నారు అలాగే ల్యాబ్ ద్వారా అందుతున్న పరీక్షల సేవల గురించి ఆరా తీశారు ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వివిధ రకాల సేవలు అనగా ఔట్ పేషెంట్ సేవలు గర్భిణీ పరీక్షలు చిన్న పిల్లల వ్యాధినిర్వక టీకాల వివరాలు మరియు కుక్కకాటుకు సంబంధించినటువంటి రాబిస్ వ్యాక్సిన్ వివరాలు మరియు అవసరమైన మందుల యొక్క నిలువ వివరాలు వైద్యాధికారి ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం భారీ వర్షాలు, వరదలు, వాతావరణంలో సంభవించే మార్పుల ద్వారా కలిగే సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అప్రమత్తంగా ఉండాలని మరియు ఇట్టి సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం తగిన చర్యలు మందు జాగ్రత్త చర్యలు చేపడుతూ కావలసిన అత్యవసర మందుల యొక్క నిలువలు తగినంత అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. బిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవల గురించి మరియు వసతుల గురించి తెలుసుకున్న ప్రత్యేక అధికారి రాజీవ్ హనుమంతు మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘం గారు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ గారిని జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణ మరియు ముందు జాగ్రత్త చర్యల గురించి అప్రమత్త చర్యలు మరియు జిల్లాలో తీసుకున్న ముందస్తు చర్యలు మరియు సంసిద్ధత గురించి చేపట్టిన కార్యాచరణ గురించి అడిగి తగిన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అధికారి రాజీవ్ హనుమంతు ప్రత్యేకంగా జిల్లాలో గల యూరియా సరఫరా మరియు తగినంత యూరియా నిలువ గురించి సమీక్షించారు యూరియా నిలువ మరియు సరఫరా విషయంలో గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరంలో కొంత తేడా ఉండడాన్ని గమనించిన ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ అధికారిని వివరణ అడిగినారు జిల్లాలోని ప్రతి మండలాలలో యూరియా కొరత లేకుండా సరఫరాలో జాప్యం జరగకుండా రైతులకు తగిన సమయంలో తగినంత యూరియా సరఫరా అయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ రెవెన్యూ శాఖ వ్యవసాయ శాఖ మరియు ఇతర అధికారులను సిబ్బందిని అధిక వర్షపాతం వరద ల ద్వారా సంభవించే సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో పాటు అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభు కిరణ్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డివిజనల్ పంచాయతీ అధికారి బిక్నూర్ తాసిల్దార్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కామారెడ్డి లో కిమ్స్, రోటరీ ఐఎంఏ వారి ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియం కామారెడ్డిలో రోటరీ క్లబ్, కిమ్స్, ఐఎంఏ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విచ్చేసి ఈ ఉచిత క్యాన్సర్ శిబిరం ద్వారా నిర్వహిస్తున్న వైద్య సేవలను పరిశీలించి జిల్లాలో ఇలాంటి క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు రోటరీ క్లబ్,ఐఎంఏ,కిమ్స్ హాస్పటల్ వారిని అభినందించారు. పేద ప్రజల అధికంగా ఉన్న ఈ జిల్లాలో ఇలాంటి శిబిరాల వల్ల ప్రజల ఆరోగ్యానికి మంచి మేలు జరిగే అవకాశం ఉందని ఇలాంటి శిబిరాలు మరిన్ని నిర్వహించేందుకు కృషి జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో %ఐఓ% ప్రమీల, కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ మధు, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఆర్కె గ్రూప్ ఆఫ్ కాలేజెస్ సీఈఓ డాక్టర్ యం జైపాల్ రెడ్డి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గీరెడ్డి రవీందర్ రెడ్డి, ఎల్లారెడ్డి సిడిపిఓ రాణి హాజరై జ్యోతి ప్రజ్వల చేశారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా లో కిమ్స్ హాస్పిటల్ వారు ఉచిత క్యాన్సర్ శిబిరం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. దాదాపు 300 మంది ఈ క్యాన్సర్ పరీక్ష చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. జిల్లాలో మొదటి సారి ఈలాంటి శిబిరం నిర్వహించడం వలన చాలా మంది నిరుపేదలకు ఉపయోగపడిందని చెప్పినారు. కిమ్స్ డాక్టర్ మధు మాట్లాడుతూ కామారెడ్డి ఐయంఏ, రోటరీ క్లబ్ వారి సహకారం తో ఉచిత క్యాన్సర్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు అభినందనలు తెలిపారు. క్యాన్సర్ వ్యాధి భయానిక వ్యాధి కాదని, ప్రజలు క్యాన్సర్ పరీక్షలు చేసుకోవడం వల్ల ముందస్తుగా క్యాన్సర్ మహమ్మారిని అరికటవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు శంకర్,సెక్రటరీ సబ్బాని కృష్ణ హరి, ట్రెజరర్ వెంకట రమణ,రోటరీ సభ్యులు రాజనర్సింహ రెడ్డి , డా బాలరాజు, సుధాకర్ ,నాగభూషణం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత.. భారీగా మోహరించిన పోలీసులు

ప్రైవేటు హ్యాకర్లతో హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి ఆరోపణ...

**రంగారెడ్డి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొన్నది. కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ కార్యాకర్తలు ఆయనపై దాడి చేస్తారన్న అనుమానంతో బీఆర్ఎస్ నాయకులు కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి భారీగా చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రైవేటు హ్యాకర్లతో హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేయిస్తూ వారిని బ్లాక్‌మెయిల్ చేయిస్తున్నారని శుక్రవారం ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్టు రేవంత్‌రెడ్డి స్వయంగా అంగీకరించారని, కాబట్టి దీనిపై సీబీఐ, ఈడీలతో విచారణ జరిపించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణల నేపథ్యంలో ఆయనపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయవచ్చనే అనుమానంతో బీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే నివాసానికి చేరుకుంటున్నారు.

**హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేస్తున్న రేవంత్..**

ప్రైవేటు హ్యాకర్లతో హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేయిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారిని బ్లాక్‌మెయిల్ చేయిస్తున్నారని ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్టు రేవంత్‌రెడ్డి స్వయంగా అంగీకరించారని, కాబట్టి దీనిపై సీబీఐ, ఈడీలతో విచారణ జరిపించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో శుక్రవా రం కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. అర్ధరాత్రి వేళ సీఎం రేవంత్‌రెడ్డి 'మై హెూం భుజా'కు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ అంటూ బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులపై రేవంత్‌రెడ్డి కావాలనే బుర దజల్లుతున్నారని మండిపడ్డారు. 118 మంది ఎమ్మెల్యేలు, 17 మంది ఎంపీలు, ఎమ్మెల్సీల ఫోన్లను రేవంత్ ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన వారి ఫోన్లను కూడా రేవంత్ ట్యాప్ చేయించారని పేర్కొన్నారు.

**అబద్ధాలు, మోసాలు వెన్నతో పెట్టిన విద్య..**




ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అబద్ధాలు చెప్పడం, మోసాలు చేయడం వెన్నతో పెట్టిన విద్య అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కే సంజయ్ విమర్శించారు. ఆయనకు దొంగతనం చేయడం వచ్చు, దొరికిపోవడమూ వచ్చని ఎద్దేవా చేశారు. రేవంత్ ఒక మానసిక రోగి అని, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఫోన్‌నే ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. ఫార్ములా ఈ కారు రేసులో ఏ తప్పు జరగలేదని స్వయంగా క్యాబినెట్ మంత్రులే స్వయంగా చెప్తున్నారని తెలిపారు. రేవంత్ ఇకనైనా తన వంకరబుద్ధిని మార్చుకోవాలని హితవు పలికారు.

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఏ. శరత్, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి

భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఏ. శరత్, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి.

జిల్లాలో వాగులు వంకలవల్లే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ.

భారీ వర్షాల కారణంగా చెరువుల కుంటలు నిండి కట్టలు తెగే అవకాశం ఉన్న ప్రాంతాలలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి.

ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయాలి.

జిల్లా అధికారులతో ప్రత్యేక అధికారి సమీక్ష.



**(సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** భారీ వర్షాలు పట్ల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి ఏ .శరత్ అన్నారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తోకలిసి జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గతంలో జిల్లా అంతట ఒకే విధమైన వర్షపాతం నమోదయ్యదని, కానీ వాతావరణ సమతుల్యత కారణంగా ప్రస్తుతం ఒకే చోట భారీ వర్షాలు పడుతూ ,మరోచోట కనీస వర్ష పాతం కూడా నమోదు కావడం లేదని భారీ వర్షాల కారణంగా తక్కువ సమయంలోనే వాగులు వంకలకు భారీ వరద వచ్చే అవకాశం ఉందన్నారు.అలాంటి సమయాలలో అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టడానికి అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ , కమాండ్ కంట్రోల్ రూమ్ ల తో అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు . మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాల ప్రభావంతో పలు ప్రాంతాల్లో మడ్ హౌస్‌లు (చెక్క మరియు గోడ మట్టితో నిర్మించిన నివాసాలు) ప్రమాదకర స్థితికి చేరుకుంటాయి , అలాంటి వాటిని దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు భారీ వర్షాల కారణంగా జిల్లాలో చెరువులు కుంటలు నిండి ఎక్కడైనా తూముల వద్ద కట్టల వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటే అధికారులు ముందుగానే గుర్తించి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాలలో ఇసుక బస్తాలతో ఫిల్ చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో నారింజవాగు, మొగుడంపల్లి వాగు, సంగారెడ్డి ఐఐటి సమీపంలోని నక్క వాగు ,నారాయణఖేడ్ ప్రాంతంలో నల్లవాగు ప్రాంతాలలో,సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్నగర్ చెరువు పై భాగంలోని వరద కాలువలు ఇండ్లలోకి చేరే ప్రాంతాలను పరిశీలించి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొనిఅధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు లో లైన్ గ్రామాల వద్ద ప్రమాద హెచ్చరికలు తెలిసేలా లెవెల్కు తగ్గట్టు అలారం మ్రోగేలా ఏర్పాటు చేయాలని సూచించారు . నారాయణఖేడ్ ప్రాంత గిరిజన గ్రామాలలో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు . ప్రమాదానికి లోనయ్యే ట్యాంకులు 100% ముందుగానే గుర్తించాలని పేర్కొన్నారు . గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసే చేయాలని , శానిటేషన్ మెటీరియల్ సిద్ధం చేసుకోవాలని , సరిపడా మెడిసిన్ ముందుగా సిద్ధం చేసుకోవాలని ఏఎన్ఎం ఆశ వర్కర్లను ఏర్పాటుచేసుకోవాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు . సీజనల్ వ్యాధుల పట్ల ఏఎన్ఎం ఆశ వర్కర్లతో గ్రామాలలో అవగాహన కల్పించాలి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల అమలను వేగవంతం కోసం ప్రభుత్వం సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులను నియమించిందని ఆయన తెలిపారు. గతంలో ఈ జిల్లాలో పనిచేసిన అనుభవం తనకు పని చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా అధికారులు తమ లక్ష్యాలను చేరుకునేలా లక్ష్యసాధనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డుల పంపిణీ, మూడు నెలల బియ్యం పంపిణీ వివరాలను సమీక్షించారు , వసతి గృహాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. వసతి గృహాల వంట మనుషులకు అవగాహన శిక్షణ ఇవ్వాలని సూచించారు . యూరియా ఫెర్టిలైజర్ షాపులు అంగన్వాడి కేంద్రాలు వసతి గృహాలు పాఠశాలలను ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. నాణ్యత గల బియ్యం వసతి గృహాలకు అందేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎరువుల కొరత రాకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ ,పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి టీంలను ఏర్పాటు చేసి జిల్లాలోని ఎరువుల దుకాణాలలో పరిశ్రమలలో తనిఖీలు చేస్తూ యూరియా పక్కదారి పట్టకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , బీసీ సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి , జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, డీఈవో వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారిని నాగ నిర్మల, గిరిజన సంక్షేమ అధికారిని నీలిమ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన పట్టణం కోసం కలిసికట్టుగా ముందడుగు

మున్సిపల్ డి.ఇ.సత్యారావు, శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్.




**సూర్యాపేట, జూలై 26 (అఖండ భూమి న్యూస్):** ప్రతి ఒక్కరికీ శుభ్రమైన, ఆరోగ్యకరమైన జీవనం అందించడమే మున్సిపాలిటీ లక్ష్యమని, ఇందులో అధికారులతోపాటు ప్రజల పాత్ర కూడా కీలకమని మున్సిపల్ డి.ఇ.సత్యారావు, శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ అన్నారు. కమిషనర్ హన్మంతరెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్థానిక 46వ వార్డులో నిర్వహించిన 100 రోజుల ప్రణాళిక లో భాగంగా సమావేశంలో మాట్లాడుతూ వార్డులలో పారిశుద్ధ్యం, త్రాగునీరు , డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలపై సమీక్ష చేపట్టి, ప్రజల సమస్యలను ఆలకించారు. ఇంటి లోని తడి -పొడి చెత్తను వేరు వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, వార్డు ప్రజలు స్వచ్ఛతపై సున్నితంగా స్పందించాలని సూచించారు. పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెరగాలని, ప్రభుత్వ కార్యక్రమాలన్నీ వార్డు స్థాయిలో విజయవంతం కావాలంటే ప్రజలు చురుకుగా ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టీపీఓ ఉయ్యాల సోమయ్య ,ఏ.ఇ.తిరుమలయ్య,రాజు రెడ్డి ,రెవిన్యూ అధికారులు యండి.గౌసుద్దీన్,ఇండ్ల మనోజ్ , యాదగిరి,టీఎంసీ శ్వేత, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, హెల్త్ వర్కర్లు, దంతాల వీరయ్య ,సందీప్ ,వార్డు అధికారి సరిత,సువర్ణ, 46 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోత్ బావ్ సింగ్, కాలనీ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంజన్న పార్థివ దేహానికి నివాళులర్పించిన గంప గోవర్ధన్. జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజిబ్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిప్పిరి ఆంజనేయులు పార్థివ దేహానీ కి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ జిల్లా పార్టీ అధ్యక్షుడు నివాళులు అర్పించారు. అనారోగ్యంతో శుక్రవారం ఆయన మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం ఆయన ఇంటికి వెళ్లి పార్థివ దేహంపై పూలమాలవేసి అంజలి ఘటించారు. అంజన్న మరణం టిఆర్ఎస్ కు తీరని లోటని అన్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయతో పలకరించే ఆయన మరణం టిఆర్ఎస్ పార్టీలో క్యాడర్ జీర్ణించుకోలేక పోతుందని అన్నారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించారు.

# కామారెడ్డి కలెక్టరేట్లో రక్తదాన శిబిరంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం ఉదయం 11 గంటలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్ సి ఎస్) సహకారంతో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "గత సంవత్సరం కామారెడ్డి జిల్లా రక్తదాన రంగంలో రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు పొందింది. ఈ ఏడాది కూడా పేద మరియు అవసరమైన వారికి అత్యవసర సమయంలో రక్తాన్ని అందించేందుకు శాఖల మధ్య సమన్వయంతో మరింత బలోపేతంగా ఈ కార్యక్రమాలు జరగాలి అని తెలిపారు. రక్తదాన శిబిరాన్ని పురస్కరించుకుని, గవర్నర్ అవార్డు పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనారిటీ శాఖల అధికారులను సన్మానించి, మమెంటోలు అందజేశారు. కలెక్టర్ ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఎం. రాజన్న ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి నెల రెండు లేదా మూడు రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ శాఖలు ముందుకొచ్చి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి దయానంద్, గ్రౌండ్ వాటర్ శాఖ సతీష్ యాదవ్,బీసీ వెల్ఫేర్ అధికారి షకీల్, చక్రధర్, డీఎస్సీ ఓ. వెంకటేష్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐ ఆర్ సి ఎస్) జిల్లా చైర్మన్ ఎం. రాజన్న,కార్యదర్శి బి. రఘు కుమార్,కరస్పాండెంట్ డాక్టర్ పీ వి నరసింహం,డిసీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన చోటే శిశువులకు ఆధార్..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** పుట్టిన చోటే శిశువులకు ఆధార్! చిన్నారులకు ఆధార్ తీసుకోవడానికి తల్లిదండ్రులు పడే కష్టాలకు స్వస్తి పలికేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టింది. పుట్టిన వెంటనే శిశువులకు ఆధార్ జారీ చేయాలని నిర్ణయించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రత్యేకంగా శిశు ఆధార్ సేవా కేంద్రాలు ప్రారంభించింది. జనన ధ్రువపత్రం, వేలిముద్రలు తీసుకుని అక్కడికక్కడే ఆధార్ కార్డు జారీ చేస్తారు.

# రాజీవ్ గృహకల్పకు అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్, అగ్నిమాపక యంత్రము రాకుండా చేసింద్రు



**శేరిలింగంపల్లి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** ప్రతినిధి, శేరిలింగంపల్లి 106 డివిజన్లోని రాజీవ్ గృహకల్పలో రోడ్లను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడంతో అంబులెన్సు, అగ్నిమాపక వాహనాలు రావడం కష్టమేనని స్థానికులు భావిస్తున్నారు, గత మూడు సంవత్సరాల క్రితం ప్రతి వీధులలోకి అంబులెన్స్ వచ్చేది, ప్రస్తుతం ఎమర్జెన్సీ చావు బతుకుల మీద కొట్టుమిట్టాడుతున్న వ్యక్తి ప్రాణాలు కాపాడడానికి అంబులెన్స్ రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగింది, జిహెచ్ఎంసి అధికారులు సకాలంలో చర్యలు తీసుకుని రోడ్లకు ఇరువైపులా ఉన్న అరుగులతో పాటు టీ డబ్బాలను తొలగించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు

# ఇలా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సంగారెడ్డి జిల్లా



**(సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు 26/7/2025 ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా డాక్టర్ నాగనిర్మాల ఎంబిబిఎస్ డి జే ఓ గారు బాధ్యతలు చేపట్టారు గతంలో భానూరు మెడికల్ ఆఫీసర్గా డిప్యూటీ డిఎంహెచ్ సదాశివపేట మరియు పిఓ ఎం సి హెచ్ గా మన జిల్లాలో పని చేసిన వారు ఇంతకుముందు ఇన్చార్జి డిఎంహెచ్వో గా పనిచేసిన డాక్టర్ జి గాయత్రి దేవి గారు డిప్యూటీ డిఎంహెచ్ ఓ గా కోహిర్కు రెగ్యులర్ పోస్ట్ వెళ్లారు.

# చౌటుప్పల్ లో ఘోర రోడ్డు ప్రమాదం, ఆంధ్రకు చెందిన ఇద్దరు డిఎస్పీలు అక్కడికక్కడే మృతి









**ఆలేరు జూలై 26 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాదు నుండి విజయవాడ వెళ్లే ప్రధాన జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని కైతాపురం గ్రామం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు బిఎస్పీలు అక్కడికక్కడే మృతి చెందారు. వేగంగా వెళ్తున్న లారీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పోలీసులు వెళుతున్న కారును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంతో కారులో ప్రయాణిస్తున్న డిఎస్పిలు చక్రధర్ రావు, శాంతారావు లు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా అదనపు ఎస్పీ ప్రసాద్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. కారు డ్రైవర్ నర్సింగరావు పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం హుటాహుటిన స్థానిక హాస్పిటల్కు తరలించారు. కాగా ఏపీకి చెందిన పోలీస్ అధికారులు విజయవాడ నుండి హైదరాబాద్ వస్తుండగా మార్గమధ్యంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టనున్నట్లు తెలిపారు. సంఘటన విషయం తెలుసుకున్న ఎసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని సమీక్షించారు. జతగాత్రులను ఆస్పటల్ తరలించారు. కొత్తదేహాలను చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.........

అఖండ భూమి
ఆదివారం 27-07-2025

## భారీ వర్షాలు కారణంగా మహబూబ్ సాగర్ చెరువు తూమును అలుగును పరిశీలింనా కలెక్ట పి ప్రవీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి పట్టణం లోని మహబూబ్ సాగర్ చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య .భారీ వర్షాలు కారణంగా మహబూబ్ సాగర్ చెరువు తూమును అలుగును పరిశీలించారు. ముంపు ప్రాంతాలను గుర్తించి 24/7 సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు.సంగారెడ్డి మున్సిపల్ పట్టణ పరిధిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారుఇళ్లలోకి నీరు వస్తే సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. మత్యకారులు చెరువులోకి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు.ప్రతిరోజు చెరువు నీటిమట్టాన్ని పరిశీలించి రిపోర్ట్ సమర్పించాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ముంపుకు గురైయే ఇండ్లను ముందుగా గుర్తించి, వారిని ఆ ఇండ్ల నుండి ఖాళీ చేయించి వారికి తాత్కాలిక వసతి ఏర్పాటు చేయాలని రెవెన్యూ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

## ప్రజాసేవకై చేసే కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలిరండి





-ఆర్మూర్ మహాత్మా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకే శ్రీనివాస్..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 26 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఎవరి దగ్గర డబ్బులు ఆశించకుండా స్వచ్ ఆర్మూర్ ప్రజాసేవకై స్థాపించిన ఆర్మూర్ మహాత్మా స్వచ్ఛంద సంస్థ ప్రతి ఆదివారం ఒక గంట పేరుతో చేస్తున్న కార్యక్రమాలకు పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని గంట సమయాన్ని కేటాయించాలని సంస్థ అధ్యక్షుడు సుంకే శ్రీనివాస్ కోరారు. 14వ ఆదివారం 36వ వార్డు మాజీ కౌన్సిలర్ బారడ్ రమేష్ సహకారంతో ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో స్వచ్ఛ ఆర్మూర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి పట్టణ, వార్డు ప్రజలు, పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## సంగారెడ్డి పట్టణం లోని మహబూబ్ సాగర్ చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**జూలై 26 (అఖండ భూమి న్యూస్):** భారీ వర్షాలు కారణంగా మహబూబ్ సాగర్ చెరువు తూమును అలుగును పరిశీలించారు. ముంపు ప్రాంతాలను గుర్తించి 24/7 సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. సంగారెడ్డి మున్సిపల్ పట్టణ పరిధిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు ఇళ్లలోకి నీరు వస్తే సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. మత్యకారులు చెరువులోకి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు చెరువు నీటిమట్టాన్ని పరిశీలించి రిపోర్ట్ సమర్పించాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ముంపుకు గురైయే ఇండ్లను ముందుగా గుర్తించి, వారిని ఆ ఇండ్ల నుండి ఖాళీ చేయించి వారికి తాత్కాలిక వసతి ఏర్పాటు చేయాలని రెవెన్యూ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

## గవర్నర్ దత్తాత్రేయను సన్మానించిన చందుపట్ల



**ఆలేరు జూలై 26 (అఖండ భూమి న్యూస్):** హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను శనివారం నాడు హైదరాబాదులోని సీతా నగర్ లో గల రవీందర్ నివాసం కి వచ్చిన సందర్భంగా బిజెపి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు చందుపట్ల వెంకటేశ్వరరావు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించారు. అనంతరం పలు విషయాలపై కులంకుశంగా చర్చించారు. త్వరలో భువనగిరిలో ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఆయనను ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన గవర్నర్ దత్తాత్రేయ తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు.

## 22వ వార్డులో డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించిన ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 22 వ వార్డు పరిధిలో గల డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిసర ప్రాంతాలను పరిశీలించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి శనివారం పరిశీలించారు. కామారెడ్డి పట్టణ పర్యటనలో భాగంగా 22 వార్డులో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిసరాలను పరిశీలించి అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. డ్రైనేజీ, త్రాగు నీరు, రోడ్డు, పారిశుధ్యం వంటి సమస్యలు ఉన్నట్లు శాసన సభ్యుని దృష్టికి తీసుకు వచ్చిన కాలని వాసులు. అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత తొందరగా పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే కాలని వాసులకి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కామారెడ్డి పట్టణ వాసులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి అన్నదాన సత్రానికి వస్తువుల విరాళం








**( జహీరాబాద్ ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి అన్నదాన సత్రానికి వస్తువుల విరాళం గ్యాస్ పొయ్యి, స్టీల్ గిన్నెలు, 50 కేజీ అన్నం వండే పాత్రను, మారుతి ఎన్ కోరే బీదర్ వాస్తవ్యులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ పటేల్, మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రుద్రప్ప పాటిల్,మల్లయ్య స్వామి, తదితరులు పాల్గొని శాలువాతో వారికి సన్మానించి ప్రసాదం అందజేశారు

# కేటీఆర్ వైఖరి మారకుంటే తగిన మూల్యం చెల్లించక తప్పదు




భువనగిరి ఎమ్మెల్యే కుంభం సూచన....

**ఆలేరు జూలై 26 (అఖండ భూమి న్యూస్):** సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తన నోరును అదుపులో పెట్టుకోకుంటే తగ్గిన మూల్యం చెల్లించక తప్పదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు హైదరాబాదులోని సిఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు, ఐపీఎస్, పోలీసులపై తన ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. కేటీఆర్ వైఖరి తెలంగాణ ప్రజలు తలదించుకునేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్ అధికారంలో ఉన్న గత పదేళ్లపాటు పనిచేసింది ఇదే పోలీసులు అన్న విషయాన్ని మరచిపోయారని గుర్తు చేశారు. తమ హయాంలో పోలీసులు, ఇతర అధికారులను పొగిడిన కేటీఆర్ నేడు దుర్భాషలు ఆడడం సమంజసం కాదని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో చిత్తుగా ఓడిపోయి, పార్లమెంటు ఎన్నికలలో ఖాతా కూడా తెరవ లేకుండా ప్రజలు ఇచ్చిన తీర్పుకు దిమ్మదిరిగిన కేటీఆర్ కు అహంకారం తగ్గలేదని చెప్పారు. గత పదిహేను అధికారంలో ఉన్నప్పుడు సంపాదించిన అవినీతి డబ్బుతో కేటీఆర్ కు అహంకారం పెరిగిపోయిందని ఆరపించారు. అవినీతి డబ్బు మదంతో కేటీఆర్ మాట్లాడుతున్నారని చురకలు అంటించారు. కేటీఆర్ తన తీరు మాస్కోకపోతే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కుటుంబం గొడవలతో కేటీఆర్ అసహనం లో ఉన్నాడని ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెప్పారు. కేటీఆర్ కు ఓవైపు చెల్లి కవిత, మరోవైపు బావ హరీష్ రావు చికాకు పెడుతున్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలను మభ్యపెట్టడానికి ముఖ్యమంత్రి పైన కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సజావుగా సాగుతున్నాయని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లాంటి కార్యక్రమాలు విజయవంతం కావడంతో కేటీఆర్ కు భయం పట్టుకుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకుని, బిఆర్ఎస్కు నిలువ నీడ లేకుండా చేస్తామని జోష్యం చెప్పారు. ఫ్యూచర్ సిటీ రోడ్డు గుత్తేదారు పైన కేటీఆర్ అనవసరంగా విమర్శలు చేస్తున్నాడని చెప్పారు. కాంట్రాక్టర్లు అన్ని రాజకీయ పార్టీలలో ఉన్నారని తెలిపారు. ఎవరు ఎక్కువ బేడు దాఖలు చేస్తే వాళ్ళకే టెండర్ వస్తుందన్న కనీస విజ్ఞత లేని కేటీఆర్ చౌకబారు ఆరోపణలు చేస్తూ, ప్రజలను అయోమయానికి గురి చేసేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీ రోడ్డు టెండర్ నిబంధనల ప్రకారమే ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కలెక్టర్లతో కాళ్ళు మొక్కించుకున్న విషయాన్ని మరువద్దని గుర్తు చేశారు. గత పది ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కలిసేందుకు సైతం సమయం కేటాయించకుండా, గద్దర్ లాంటి వారిని ప్రగతి భవన్ గేటు ముందు గంటల తరబడి నిలబెట్టిన విషయాన్ని గుర్తు చేసుకొని, ప్రభుత్వంపై, అధికారులపై ఆరోపణలు చేస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. తన కుటుంబ కలహాలు, రాజకీయ ప్రాబల్యం తగ్గిపోవడంతో, కేటీఆర్ అసహనం వ్యక్తం చేస్తూ, రోజుకో తీరు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రభుత్వాన్ని ప్రజల నుండి వేరు చేయలేరని అన్నారు....

# సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కొత్తపల్లి రేణుక పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి



**సూర్యాపేట, జూలై 26 (అఖండ భూమి న్యూస్):** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ పిఓడబ్ల్యు, పిడిఎస్యు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ ఈఈ కిరణ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ దుర్భరంగా తయారై సైడ్ కాలువలు చెత్త చెదారంతో నిండి దుర్గంధాన్ని గంధాన్ని వెదజల్లుతూ ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తుంది అన్నారు.అదేవిధంగా గత కొన్ని నెలల నుండి దోమల మందు పిచికారి, బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం వల్ల ఎక్కడలేని విధంగా విపరీతమైన దోమలు మరియు అంటువ్యాధులకు కారణమయ్యే వైరస్ బ్యాక్టీరియాకు నివాసాలుగా మారి సీజనల్ వ్యాధులతో పాటు వివిధ రకాల వ్యాధులు గురై సూర్యాపేట పట్టణవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.వర్షాలు విస్తృతంగా కురుస్తున్నందువల్ల అండర్ డ్రైనేజ్ పనులు చేస్తూ తవ్విన బజార్లను అలాగే వదిలి వేయడం వల్ల రోడ్లు అస్తవ్యస్తంగా తయారై నడిచి వెళ్లే వారికి బైక్ పై వెళ్లే వారికి ఇబ్బందిగా మారి కిందపడి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుంది అన్నారు. కావున మున్సిపల్ కమిషనర్ గారు వెంటనే స్పందించి పట్టణ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి పైన పేర్కొన్న సమస్యలను లేకుండా నివారించి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, జిల్లా కమిటీ సభ్యులు ఐతరాజు పద్మ, కల్పన ,పద్మ , టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో సైనికుల పాత్ర మరువలేనిది: పి ప్రవీణ్య జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** సైనికుల త్యాగాల వల్లే మనం ప్రశాంతంగా ఉన్నాం: పరితోష్ పంకజ్, ఎస్పి, సంగారెడ్డి జిల్లా. విశ్రాంత సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్. మన దేశంలో శాంతి భద్రతల పరిరక్షణలో సైనికుల పాత్ర మరువలేనిదని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా విశ్రాంత సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ లు హాజరయ్యారు . ముందుగా ఈ కార్యక్రమాన్నిజిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ,ఎస్పీ పరితోష్ పంకజ్ లు జ్యోతి ప్రజ్వలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూ... భవిష్యత్తు తరాలకు దేశభక్తిని పెంపొందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంత దోహదం చేస్తాయన్నారు. 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో మన సైనికులుతమ ప్రాణాలను పణంగా పెట్టి పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో విజయం సాధించిన సందర్భంగా ప్రతి ఏటా జూలై 26 వ తేదీన కార్గిల్ విజయ్ దివస్ జరుపుతున్నట్లు తెలిపారు. దేశ భద్రత విషయంలో మన దేశ సైనికులు ఎక్కడ రాజీ పడకుండా ఎన్నో త్యాగాలు చేసి దేశ పరిరక్షణలో భాగస్వాములు అవుతున్నారన్నారు. అలాంటి మహనీయుల గూర్చి భవిష్యత్తు తరాలకు తెలియజేప్పాడం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే ఎన్ సిసి, ఎన్ ఎస్ ఎస్ లాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఎస్పీ పరతోష్ పంకజ్ మాట్లాడుతూ... సరిహద్దుల్లో సైనికులు చేస్తున్న త్యాగాల ఫలితంగానే మనం ప్రశాంతంగా జీవిస్తున్నామన్నారు. దేశ సేవ కోసం సైనికులు చేస్తున్న త్యాగాలు వెలకట్టలేనివని సైనికుల త్యాగాలను గుర్తు చేసుకోవడం కోసం విజయ్ దివస్ను నిర్వహించడం జరుగుతున్నది అన్నారు. సైనికులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు దేశ భద్రత కోసం పాటుపడాలని దేశభక్తిని విద్యార్థి దశ నుంచి పెంపొందించుకోవాలని సూచించారు. ...్యక్రమంలో విశ్వంత్ సైనిక సంక్షేమ సంఘం నాయకులు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలే ఊపిరిగా జీవించిన ఎట్టయ్య పోరాటాలు మరువలేనివి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం....





**ఆలేరు జూలై 26 (అఖండ భూమి న్యూస్):** తన యావత్ జీవితం ప్రజా ఉద్యమాలకే అంకితం చేస్తూ, ఎందరినో నాయకులుగా తీర్చిదిద్దిన ఆలేరు మండల ప్రజా పరిషత్ తొలి అధ్యక్షులు, సిపిఎం సీనియర్ నాయకులు సుదగాని ఎట్టయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకుని, నేటి పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రజలను సమీకరించి తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వారికి సభ్యులు కల్లూరి మల్లేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామంలో సుధాగాని ఎట్టయ్య 17వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్ అధ్యక్షత వహించగా సీనియర్ నాయకులు సుదగాని సత్య రాజయ్య పార్టీ జెండాను ఎగురవేశారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆలేరు ప్రాంతం తో పాటు భువనగిరిలో సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం ఆయన ఎంతగానో సేవలు చేశారని గుర్తు చేశారు. వెట్టి చాకిరీ, పెత్తందారి దొరల ఆఘాయిత్యాలకు వ్యతిరేకంగా నికరంగా నిలబడి అనేక పోరాటాలు నిర్మించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఆలేరు ప్రాంతంలో దొరలు వ్యవసాయ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న తరుణంలో ఆయన కార్మికులకు అండగా నిలబడి, దొరలకు వ్యతిరేకంగా పోరాడి వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెంచాలని వీధి నాటకాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజల కోసం పనిచేసిన నాయకుడు అని కొనియాడారు. తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికలలో ఆలేరు ఎంపీపీగా సిపిఎం పార్టీ అభ్యర్థిగా విజయం సాధించి, ఆలేరు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, ఇలాంటి లాభాపేక్ష, బందు ప్రీతి, అవినీతి, స్వార్థపూరిత ఆలోచన లేకుండా నిరంతరం తన పదవిని ప్రజల కోసం, సమాజంలోని అట్టడుగు వర్గాల శ్రేయస్సు కోసం వినియోగించిన ప్రజా నాయకులు అని చెప్పారు. తాను చిన్నతనంలోనే ఎర్రజెండా వైపు ఆకర్షితులై, తన యావత్ జీవితం ఎర్ర జెండా నీడలో జీవిస్తూ కార్మికులు, కర్షకులు, పేదలను ఐక్యం చేసి అనేక భూ పోరాటాలు నిర్మించి, భూములను పేదలకు పంచిన చరిత్ర ఆయనకు ఉందని గుర్తు చేశారు. ఆలేరు పట్టణంలోని భారత్ నగర్, బీసీ కాలనీ, బీరప్ప గుడి సమీపంలో పేదలకు ఇండ్ల స్థలాలను అందించేందుకు ఆయన ప్రజలను ఐక్యం చేసి, పోరాటాలు నిర్వహించి, పాలక ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి, పంచిపెట్టిన గొప్ప చరిత్రను సొంతం చేసుకున్నారని తెలిపారు. ఆయన పోరాటాలను ఆదర్శంగా తీసుకొని నేటి పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సంఘటితం చేసి, ప్రజా పోరాటాలను నిర్మించి, సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుధగాని ఎట్టయ్య సతీమణి చంద్రకళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ గౌడ్, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కారే రాజు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలగాని జయరాములు గౌడ్, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, శర్బనాపురం మాజీ సర్పంచులు సైదాపురం నరసయ్య, సీత శ్రీహరి, సుధా గాని నరసమ్మ, సీనియర్ పాత్రికేయులు సిరిగిరి స్వామి, నాయకులు గడ్డమీది యాదగిరి, వడ్డేమాన్ బాలరాజ్, బుగ్గ ఎర్రయ్య, సుధగాని నరేందర్, తాళ్లపల్లి గణేష్, చెక్క పరుశరాములు, రాచర్ల సిద్దులు, అంగడి నరేష్, సుధాగాని మల్లేష్, అంగడి శ్రీను, కలమ్మ, లక్ష్మి, పెంటమ్మ, మనమ్మ, బిక్షపతి, నరసింహారావు, బాబు, తదితరులు పాల్గొన్నారు....

# దేవాలయాన్ని రాజకీయాలకు వినియోగించడం మానుకోవాలి



బిజెపి అధ్యక్షులు ప్రవీణ్ సూచన...

**యాదగిరిగుట్ట జూలై 26 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని రాజకీయాలకు వినియోగించడం మానుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ డిమాండ్ చేశారు. శనివారం నాడు బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కొండపైన డీఈవో భాస్కర్ శర్మకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన టెండర్లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ పేరుతో పిలవడం జరిగిందని తెలిపారు. ఈ చర్య పూర్తిగా ఆలయ నిబంధనలకు విరుద్ధంగా ఉందని అన్నారు. వస్త్రానాన్ని రాజకీయాలకు వినియోగించడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. యాదగిరిగుట్ట దేవస్థానం కాంగ్రెస్ పార్టీ జాగీరా అని నిలదీశారు. ఆలయం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా భావిస్తే తగిన మూల్యం చెల్లించకథ తప్పదని హెచ్చరించారు. వెంటనే ఇరా మహిళా శక్తి టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల సత్యనారాయణ స్వామి ప్రతిమల విషయంలో టెండర్లను గోల్మాల్ చేశారని ఆరోపించారు. సమయం, తేదీ లేకుండా టెండర్ వేసి రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నిబంధనలను అతిక్రమించిన శాఖ అధికారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల దాదాపు మూడు నెలలు అవుతున్న నేటికీ విద్యుత్ స్తంభాలకు బిగించిన విద్యుత్ దీపాల బోర్డుల కంపెనీలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు. భారీగా ముడుపులు ముట్టాయి కాబట్టే అధికారులు నిమ్మకి దట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాయగిరి బ్రిడ్జి, పట్టణంలోని అనేక ప్రదేశాలు ఆ బోర్డుల బరువుకు స్తంభాలు పక్కకు జరుగుతున్నాయని తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. కొండపైన పి ఆర్ ఓ వ్యవస్థను తక్షణమే రద్దు చేసి, దర్శనాల దందాను విడనాడాలని డిమాండ్ చేశారు. దేవస్థానానికి స్వామివారి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ద్విచక్ర వాహనాలను కొండపైకి అనుమతించాలని కోరారు. అనుబంధ దేవాలయం అయిన పాలగుట్టలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భక్తుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకొని, దేవస్థానం పై ఆధారపడిన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడకుండా చర్యలు తీసుకోవాలని లేకుంటే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు....

# ఈనెల 28 న చలో సంగారెడ్డిని విజయవంతం చేయండి



ముఖ్యఅతిథి: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు

స్థలం: పీసర్ గార్డెన్ పోతిరెడ్డిపల్లి చౌరస్తా సంగారెడ్డి

వికలాంగుల... చేయూత పింఛన్ల మహా గర్జనను

విజయవంతం చేయండి,

వి యస్ రాజు మాదిగగా

ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్

**(సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** దివ్యాంగుల హక్కులకై వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు గీతా కార్మికులు బీడీ కార్మికులు హెచ్ఐవి బాధితులు కండరాల క్షీణిత కలిగిన బాధితులు పెద్ద ఎత్తున తరలి రావాలి నల్లోల్ల ఆనంద్ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాలు మేరకు ఈరోజు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో పి ఎస్ ఆర్ గార్డెన్లో మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన



ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈనెల 28న పద్మశ్రీ మందకృష్ణ మాది గారు సంగారెడ్డి కి వికలాంగుల చేత పింఛన్ల మహాగర్జనకు వస్తున్న సందర్భంగా వికలాంగుల పింఛన్ 6000, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు గీత నేత కార్మికులు హెచ్ఐవి బాధితులకు 4000 పింఛను పెంచాలని కండరాల క్షీణిత బాధితులకు 15000 పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పీఎస్ఆర్ గార్డెన్ కు వస్తున్న సందర్భంగా వికలాంగుల చేత పింఛన్ల దారుల ర్యాలీ సభను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. జిల్లాలో ఉన్నటువంటి వికలాంగుల సమాజం వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు గీత, నేత కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని సభను ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం, ఈ కార్యక్రమంలో పెద్ద గీత మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు, సడాకుల కృష్ణ మాదిగ ఎం ఎస్ పి సీనియర్ నాయకులు , ఫోట్టోల్ల వెంకటేష్ మాదిగ పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జి సీనియర్ నాయకులు , తుమ్మల యాదగిరి విహెచ్పిఎస్ సంగారెడ్డి డివిజన్ ఇంచార్జ్, ముక్కగల్ల కవిత మాదిగ ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు , మచ్చరి సాయిలు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి, నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ , ఎర్రోళ్ల రమేష్ మాదిగ మోహన్ మాదిగ కొంగేరి కృష్ణ మాదిగ కందుకూరి ఏసయ్య మాదిగ విజయ ప్రసాద్ మాదిగ మొల్లి నవీన్ మాదిగ వెలిమెల ప్రమోద్ మాదిగ ముత్తంగి రాజు మాదిగ జంగం నవీన్ మాదిగ రాములు మాదిగ భాస్కర్ మాదిగ ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు సామాజిక ఉద్యమ నమస్కారాలతో....... మీ.. మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎం ఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి

సిద్దిపేట 26 జూలై 2025.

జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లతో పాటు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలంలో రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి మరియు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఏ శరత్ జిల్లా అధికారులను ఆదేశించారు.

శనివారం గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో ఉమ్మడి మెదక్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ శరత్ జిల్లా కలెక్టర్ కే హైమావతి తో కలిసి జిల్లా అధికారులతో వానాకాలం సీజన్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి శరత్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ల తో పాటు జిల్లా అధికారులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి భారీ వర్షాలు వరదలు పట్ల ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం కలగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ పటిష్ట కార్యాచరణ ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత రెండు మూడు రోజులుగా జిల్లాలో అధిక వర్షాలు కురుస్తున్నాయని జిల్లాలో లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు చేరి కాజు వేలు, లో లెవెల్ బ్రిడ్జిలు పొంగి ప్రవహిస్తాయని ప్రజలను ఎవరు కూడా అటువైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధిక వర్షాలతో పైనుంచి వరద నీరు పోయే కాజ్వేలు, లో లెవెల్ బ్రైజిల్ అన్న ముందుగా గుర్తించి 50 ఫీట్ల ముందు బారి కేడింగ్ పెట్టి ప్రజలను వెళ్లకుండా చూడాలని అన్నారు. వాగులు ప్రమాదకరంగా ప్రవహించే సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అదేవిధంగా పురాతన ఇండ్లు, పడిపోయే ప్రమాదం ఉందని, అటువంటి ఇండ్లలో నివసించే ప్రజలను ముందే గుర్తించి వారిని ఖాళీ చేయించి పునరావాస కేంద్రాల ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంత ఇండ్లను గుర్తించాలన్నారు. ప్రతిరోజు గ్రామాలు పట్టణాలలో ప్రీక్వెంట్గా పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించాలని, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకుఅవగాహన కల్పించాలన్నారు.

ఒక గ్రామంలో ఎక్కువ మందికి జ్వరాలు వస్తే వెంటనే ఆయ గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహించి హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని అన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్వే సెంటర్లలో మందులు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండి అవసరమైన వైద్య సేవలు అందించాలని అన్నారు.

జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని ఇప్పటికీ జిల్లాలో 4 వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని ఎలాంటి కొరత లేదన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే రైతులు ఒకేసారి యూరియాను తీసుకెళ్లడానికి వస్తారు కాబట్టి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఫెర్టిలైజర్ షాప్ ల వద్ద తజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి వ్యవసాయ అధికారి ఒక ఇన్స్పెక్టర్ స్థాయిలో ఫర్టిలైజర్ షాప్ లపై నిఘా ఉంచాలని అన్నారు. రాష్ట్రంలో 25% యూరియా వ్యవసాయేతర కార్యక్రమంలో వాడుతూ పక్కదారి పట్టిస్తున్నారని, జిల్లాలో యూరియా పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని. రైతు ఒకేసారి ఎక్కువ మొత్తంలో యూరియా కొని పెట్టుకోకుండా అవసరాన్ని బట్టి తీసుకునే విధంగా చూడాలన్నారు. అలాగే పోలీస్, రెవిన్యూ,వ్యవసాయ, సమన్వయంతో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు సమృద్ధిగా ఎరువులు పురుగు మందులు అందే విధంగా చూడాలన్నారు. ప్రకృతి విపత్తుల వలన ప్రజలకు ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణం నష్టం జరగకుండా ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఒక్కరే 50 రెసిడెన్షియల్ స్కూళ్లను, ఇతర విద్యా సంస్థలను క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీ చేశారని జిల్లా అధికారులు అందరు తప్పకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి అధిక వర్షాల నిర్వహణ, ఎరువుల పంపిణీ, ఆసుపత్రులు, గురుకుల విద్యాలయాలు, ఇతర హాస్టళ్లు, స్కూళ్లలో మధ్యాహ్న భోజనం తనిఖీ తనిఖీ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వేగాంతం చేయాలని అందరూ కలిసికట్టుగా పనిచేసి అధికార యంత్రాంగం పై ప్రజల్లో నమ్మకం కలిగేలా చూడాలని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదయిందని ఇప్పటివరకు అధిక వానలతో ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు. జిల్లాలో వర్షాల వలన పూర్తిస్థాయిలో నిండి ప్రమాదకరంగా ఉండే అవకాశం ఉన్న చెరువులను గుర్తించి సంబంధిత అధికారులను అలర్ట్ చేయడం జరిగిందని కలెక్టరేట్లో మరియు మండల కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లాలో 4000 మెట్రిక్ టండ్ల యూరియా అందుబాటులో ఉందని జిల్లాకు మరో 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రతి మంగళవారం స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ మరియు శుక్రవారం డ్రైడే నిర్వహిస్తున్నామని, వానాకాలం లో వచ్చే అధిక వర్షాల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తీసుకున్న చర్యలు, రైతులకు ఎరువుల లభ్యత, పారిశుద్ధ్య, వైద్య సేవలు, మందుల అందుబాటుకు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, హాస్టల్లో గురుకుల విద్యాలయాల తనిఖీ తదితర అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యలను వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదన కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్ , గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్ ఆర్డీవోలు,

# దేవాలయాన్ని రాజకీయాలకు వినియోగించడం మానుకోవాలి

బిజెపి అధ్యక్షులు ప్రవీణ్ సూచన...

**యాదగిరిగుట్ట జూలై 26 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని రాజకీయాలకు వినియోగించడం మానుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ డిమాండ్ చేశారు. శనివారం నాడు బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కొండపైన డీఈవో భాస్కర్ శర్మకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన టెండర్లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ పేరుతో పిలవడం జరిగిందని తెలిపారు. ఈ చర్య పూర్తిగా ఆలయ నిబంధనలకు విరుద్ధంగా ఉందని అన్నారు. వస్త్రానాన్ని రాజకీయాలకు వినియోగించడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. యాదగిరిగుట్ట దేవస్థానం కాంగ్రెస్ పార్టీ జాగీరా అని నిలదీశారు. ఆలయం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా భావిస్తే తగిన మూల్యం చెల్లించకథ తప్పదని హెచ్చరించారు. వెంటనే ఇరా మహిళా శక్తి టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల సత్యనారాయణ స్వామి ప్రతిమల విషయంలో టెండర్లను గోల్మాల్ చేశారని ఆరోపించారు. సమయం, తేదీ లేకుండా టెండర్ వేసి రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నిబంధనలను అతిక్రమించిన శాఖ అధికారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల దాదాపు మూడు నెలలు అవుతున్న నేటికీ విద్యుత్ స్తంభాలకు బిగించిన విద్యుత్ దీపాల బోర్డుల కంపెనీలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు. భారీగా ముడుపులు ముట్టాయి కాబట్టే అధికారులు నిమ్మకి దట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాయగిరి బ్రిడ్జి, పట్టణంలోని అనేక ప్రదేశాలు ఆ బోర్డుల బరువుకు స్తంభాలు పక్కకు జరుగుతున్నాయని తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. కొండపైన పి ఆర్ ఓ వ్యవస్థను తక్షణమే రద్దు చేసి, దర్శనాల దందాను విడనాడాలని డిమాండ్ చేశారు. దేవస్థానానికి స్వామివారి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ద్విచక్ర వాహనాలను కొండపైకి అనుమతించాలని కోరారు. అనుబంధ దేవాలయం అయిన పాలగుట్టలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భక్తుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకొని, దేవస్థానం పై ఆధారపడిన ఎన్నో



కుటుంబాలు రోడ్డున పడకుండా చర్యలు తీసుకోవాలని లేకుంటే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు....

# నిరుపేద కుటుంబాలకు ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న

కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఇప్పుడు నెరవేరింది కలెక్టర్

**(మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న రేషన్ కార్డు కలిగిన అత్యంత నిరుపేదకు సన్న బియ్యం పంపిణీ యూరియా కుత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు రైతుల అవసరాలకు సరిపడా జిల్లాలో అందుబాటులో యూరియా ఎరువులులి కలెక్టర్ రాహుల్ రాజ్ నిరుపేద కుటుంబాలకు ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఇప్పుడు నెరవేరిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం తూప్రాన్ లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయంలో రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న కలెక్టర్ అనంతరం తెలంగాణ రైతు అగ్రోస్ సేవా కేంద్రమును తనిఖీ చేసిన కలెక్టర్ తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయంలో ఆహార భద్రత కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ సంబంధిత రెవిన్యూ అధికారులు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 45 వేల కుటుంబాలు కొత్త రేషన్ కార్డులు మరియు కొత్త కుటుంబ సభ్యుల చేరిక ద్వారా లబ్ధి జరుగుతుందన్నారు ప్రభుత్వం ముందు చూపుతో వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకుని మూడు నెలల రేషన్ ఒకేసారి అందించడం జరిగిందన్నారు. ఈరోజు ప్రభుత్వం అందించిన సన్న బియ్యాన్ని రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సంతోషంగా ఉపయోగించుకుంటున్నా రని పేర్కొన్నారు. ప్రజా పాలన గ్రామ సభలో సపరేటుగా రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ కూడా అర్హత మేరకు అందించడం జరిగింది అన్నారు మీ సేవలో చేసుకున్న దరఖాస్తు లను కూడా పరిగణలోకి తీసుకున్నామన్నారు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా ఎంక్వైరీ నిర్వహించి అర్హత ఉన్నవారికి ఆహార భద్రత కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులలో పేర్లు చేర్చే ప్రక్రియ జరిగిందన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ మున్సిపాలిటీలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ను ఆయన పరిశీలించారు.జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, కలెక్టర్ స్పష్టం చేశారు. రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలుకరించి, సరిపడా ఎరువులు అందుతున్నాయా అని ఆరా తీశారు. జిల్లావ్యాప్తంగా యూరియా సరిపడా అందుబాటులో ఉంచామని ఎక్కడా కొరత లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన జిల్లా వ్యాప్తంగా ఎరువుల పురుగు మందుల దుకాణాలను రెవెన్యూ, పోలీస్ వ్యవసాయ శాఖ సమన్వయంతో జాయింట్ యాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఫిజికల్ స్టాక్ ,ఈపాస్ మిషన్ ద్వారా తనిఖీ ప్రైవేట్ , ఫ్యాక్స్ డీలర్స్ యూరియా బ్లాక్ మార్కెట్స్ కు తరలిపోకుండా ఎంక్వైరీ చేయడం జరిగిందన్నారు. ఎంక్వయిరీలో జిల్లాలో ఎక్కడా కూడా ఇటువంటి సంఘటనలు జరగటలేదని నిర్ధారణ అయిందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఇంకనూ జూలై నెలలో రైతులకు ఎంత మేరకు అవసరం ఉంటుందో అంతకుమించి యూరియా నిల్వ ఉందన్నారు.ఆగస్టు మాసానికి సంబంధించి ముందుగా ప్రతిపాదన పంపించగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ముందుగానే యూరియా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత తలెత్తకుండా పర్యవేక్షణ చేస్తున్నామని భరోసా కల్పించారు.

# 9 లక్షలు బీసీటీ నిధులతో పార్కు నిర్మాణం



శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం జూలై 26 (అఖండ భూమి న్యూస్):** భవానీ చారిటబుల్ ట్రస్టు (బీసీటీ) నిధులు సుమారు రూ. 9 లక్షలతో నిర్మించనున్న పార్కు పనులకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) శనివారం శంకుస్థాపన చేశారు. స్థానిక 43, 44 డివిజన్లకు సరిహద్దు ప్రాంతం మల్లికార్జున నగర్లో ఈ పార్కును ఏర్పాటు చేయనున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న నగర పాలక సంస్థకు చెందిన స్థలంలో స్థానిక ప్రజల కోసం ఈ పార్కు నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. గతంలో ఈ డివిజన్లకు పర్యటనకు వచ్చిన నేపథ్యంలో స్థానిక మహిళలు, పిల్లలు తమకు పార్కు కావాలని విన్నవించారి, వారి కోరిక మేరకు మహిళలకు, పిల్లలకు ఉపయోగపడేలా పార్కును నిర్మించనున్నట్టు తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలోని అన్ని పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. తమ భవానీ చారిటబుల్ ట్రస్టు తరఫున విద్య, వైద్య పరంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు గుర్తు చేశారు. నగరంలోని సంపన్నులు ముందుకు వచ్చిన సమాజ సేవ చేసి వారి దాతృత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. తన స్నేహితుడి సహకారంతో నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఒక్కోక్కటి సుమారు రూ. 5 లక్షలు విలువ చేసే 6 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మల్లికార్జున నగర్లో పార్కు నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవం అయిన తరువాత దానిని నగర పాలక సంస్థకు అప్పగిస్తామన్నారు. పి4లో భాగంగా బంగారు కుటుంబాలను మార్గ దర్శకులు దత్తత తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 250 కుటుంబాలను దత్తత తీసుకున్నారని, అవకాశం మేరకు నగరంలోని పలు బంగారు కుటుంబాలను తాను కూడా దత్తత తీసుకోనున్నట్టు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రకటించారు. టీడీపీ నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాస్, రెడ్డి మణేశ్వరరావు, కంటిపూడి శ్రీనివాస్, జవ్వాది మురళి, పాలవలస వీర భద్రం, బుడ్డిగ రవి, మళ్ల వెంకట రాజు, వంజరపు శంకర్, బ్రహ్మాజీ, సంసాని ప్రసాద్, నిమిష కవి, గుదే రఘు నరేష్, కె వి శ్రీను, తుళ్లి పద్మ, శివారెడ్డి, చాపల చిన్న రాజు, అస్లాం, ఆదారిలక్ష్మి నారాయణ, దుద్దేటి నాగేంద్ర, మదినా సాహెబ్, వానపల్లి శ్రీను తదితరులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెంట ఉన్నారు.

# కార్గిల్ అమరవీరులకు ఘన నివాళి



రాజమహేంద్రవరం జూలై 26 (అఖండ భూమి న్యూస్): భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో విజయ్ దివాస్ సందర్భంగా కార్గిల్లో అమరవీరులైనటువంటి సైనికులను స్మరణ చేసుకుంటూ స్థానిక లాలాచెరువు జంక్షన్ లో కార్గిల్ సెంటర్ నందు ఉన్నటువంటి వీర సైనికుల విగ్రహానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు శ్రీ సోము వీర్రాజు గారు మరియు అనపర్తి శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గారు బిజెపి ఇతర కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. హాజరైన కార్యకర్తలందరూ కార్గిల్లో అమర వీరులకు జోహార్ జోహార్ అని నినదించడం జరిగింది. అనంతరం యుద్ధంలో మరణించిన సార్జంట్ రవి ప్రసాద్ గారికి పుష్పమాలలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధి శ్రీ సోము వీర్రాజు గారి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి గారు ప్రధానిగా ఉండగా అతను అందించిన స్నేహస్తాన్ని, లాహెూర్ బస్సు యాత్రను అలుసుగా తీసుకొని పాకిస్తాన్ సైన్యము ఉగ్రమూకలు కార్గిల్ సెక్టర్ ఆక్రమించి, మన దేశంపై యుద్ధం ప్రకటించగా వాజ్పేయి గారు బెబ్బులిలా గర్జించి ఆ సెక్టార్ నుండి పాకిస్తాన్ ఉగ్ర మూకలను తరిమికొట్టి ఘన విజయాన్ని సాధించారనే సంగతిని గుర్తు చేశారు.మన కార్యకర్తలందరూ సైనికుల యొక్క పోరాటపటిమను గుర్తించి దేశభక్తి భావాన్ని మరింత పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథి రామకృష్ణారెడ్డి గారూ మాట్లాడుతూ స్వాతంత్ర అనంతరం పాకిస్తాన్ ఎన్ని పర్యాయాలు దాడి చేసినప్పటికీ వాటిని భారత్ వారిని తరిమికొట్టి భారతదేశాన్ని శత్రుదుర్భేద్యంగా నిలిపారని ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ గారు కూడా ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ ఉగ్రముకలను చీల్చి చెండాడటం జరిగిందని, మన దేశం గర్వించదగ్గ నాయకులు వాజ్పేయి గారు కానీ నరేంద్ర మోడీ గారు గాని ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిపాటి రజిని,అడబాల రామకృష్ణ, పేరిచర్ల సూర్యప్రభ, తనుబుద్ధి సూర్య భాస్కరరావు, కందికొండ రమేష్ , పాతూరి రవిశంకర్, బండి సత్య ప్రసాద్ ,చిక్కాల మోహిని, ఉమాదేవి, స్వామి సూర్యకిరణ్ , కరుటూరి శ్రీనివాసరావు,యానాపు ఏసు, వీర వీరాంజనేయులు,క్షత్రియ బాలసుబ్రమణ్యం సింగ్, కాలేపు సాయిరాం, కాకరాల పవన్ కుమార్, నెల ప్రసాద్ ,రామారావు, నేషనల్ లిస్టు సాయి, రమణమ్మ వెంకట రామారావు, తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ప్రమాదంలో పాడి గేదె మృతి



**తుర్కపల్లి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం రోజు విద్యుత్తు ప్రమాదంలో పాడి గేదే మరణించింది. వివరాలలోకి వెళితే బాధితుడు విచ్చల ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం రోజు తరహాలో తన పాడి గేదెలను మేతకు మేపడానికి వెళ్లే క్రమంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం పక్కన గల ట్రాన్స్ఫార్మర్ వద్ద ఉన్న పచ్చికను వేస్తుండగా విద్యుత్తు ప్రమాదంలో పాడితే అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. తనకు జీవనాధారం అయిన పాడి గేదె రోజుకు సుమారు ఆరు నెలల పాలు ఇచ్చేదని తెలిపారు. లక్ష రూపాయల విలువ గల పాడి గేదె మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యాంతమయ్యారు. తమ జీవనోపాధి దెబ్బతిన్నదని అన్నారు. ప్రభుత్వం, అధికారులు తమను ఆదుకోవాలని కోరారు.....

## ఎంఈఓ లకు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం లు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు



**మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** విద్యా పర్యవేక్షణను బలోపేతం చేయడానికి , నాణ్యమైన గుణాత్మక విద్య అందించడానికి సంబంధిత ఎంఈఓ లకు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం లు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మనోహరాబాద్ మండలం జడ్పీహెచ్ఎస్ స్కూల్ ను కలెక్టర్ శనివారం పరిశీలించారు. రిజిస్టర్లను పరిశీలిస్తూ పాఠశాల నిర్వహణ తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు %ఖీూచీ% శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఉన్నత స్థాయిలో విద్యా ప్రమాణాలు మెరుగుపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉత్తమ విద్యాబోధన ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయులు కీలకంగా ఉంటుందన్నారు. ప్రాథమిక, ఉన్నత స్థాయిలో ఉపాధ్యాయులందరూ తరగతి గదిలో అనుసరించవలసిన నూతన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకోవడానికి సూచనలు సలహాలు అందించాలన్నారు. పని సర్దుబాటు విషయంలో ప్రభుత్వ నిబంధనల ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు

## కరెంట్? విషయంలో రైతులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

కరెంట్? విషయంలో రైతులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలి...

మెదక్? విద్యుత్తు శాఖ ఎస్?ఈ నారాయణ నాయక్?

**(మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవడం, ఈదురుగాలులు వీస్తున్నందున కరెంట్ విషయంలో రైతులు, ఇతర విద్యుత్తు వినియోగదారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని మెదక్ విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్? ఇంజనీర్? (ఎస్?ఈ) నారాయణ నాయక్? తెలిపారు. జిల్లాలోని ఆయా పట్టణాలు, గ్రామాల్లోని ఇళ్లల్లో, పొలాల వద్ద కరెంట్? పరికరాలను తడిచేతితో తాకరాదన్నారు. అలాగే కరెంట్? పోల్స్?ను కూడా ఎవరూ ముట్టుకోవద్దని... ఎక్కడైనా కరెంట్? తీగలు తెగిపడితే వెంటనే ఆ ప్రాంతంలోని ఆఫీస్?, లైన్?మన్?, ఏఈలకు సమాచారం అందించాలన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలక్ట్రిసిటీ అధికారులు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

## జనగామ జిల్లా కలెక్టర్ ను సన్మానించిన టి.ఆర్.టి.ఎస్ రాష్ట్ర, జిల్లా కమిటీలు

**జనగామ జూలై 26 (అఖండ భూమి న్యూస్):** కవులు, కళాకారులు, సాహితీవేత్తలకు, విద్యావేత్తలకు నిలయమైన జనగామ జిల్లా ఎందరో త్యాగాలు, ఉద్యమాలు, పోరాటాలతో ఏర్పడిన జనగామ జిల్లా అంటేనే చరిత్ర కలిగిన జిల్లా అని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎదునూరి వీరన్న అన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేస్తున్న సేవలు, సామాజిక దృక్పథాన్ని వారు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లా దేశంలోనే అభ్యాసన సామర్థ్యం నివేదికలో 50వ స్థానాన్ని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని సంపాదించిందని గుర్తు చేశారు. జనగామ విద్యా కుసుమాల కీర్తి పతాకం దేశ స్థాయిలో రావడానికి జిల్లాలో విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారుల%ౌ




## గంగమ్మ వాగుపై వంతెన నిర్మాణం వద్ద నీటి ప్రవాహం పెరుగుదల గర్గుల్-రామారెడ్డి రహదారి తాత్కాలికంగా మూసివేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి గర్గుల్ గ్రామాలను కలిపే ప్రధాన రహదారిలో గంగమ్మ వాగుపై వంతెన నిర్మాణం కొనసాగుతోంది. ఈ వంతెన పూర్తికాకపోవడంతో వాహనాలు తాత్కాలిక డైవర్షన్ రోడ్డుపై ప్రయాణిస్తున్నాయి. అయితే కురుస్తున్న వర్షాల వల్ల వాగులో నీటి ప్రవాహం తీవ్రమవడంతో ఈ మార్గం కూడా ప్రమాదకరంగా మారింది. నీటి ఉధృతి పెరగడం వల్ల ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని అధికారులు డైవర్షన్ రోడ్డుపై ట్రాఫిక్ను పూర్తిగా నిలిపివేశారు. ప్రజలు అనవసరంగా ఈ మార్గంలో ప్రయాణించవద్దని, అత్యవసర ప్రయాణాల కోసం మాత్రమే వేరే మార్గాలను వినియోగించుకోవాలని అంటున్నారు. ప్రస్తుతం పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు, వంతెన నిర్మాణాన్ని అత్యంత వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికే పనులు వేగవంతం చేయాలని చర్యలు చేపట్టారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో, మరోవైపు ప్రజల సహకారం కూడా అత్యంత అవసరం అంటున్నారు. "వంతెన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు . ఆర్అండ్బీ శాఖ అధికారులు తెలిపారు.

## మరోఇంకొక నాలుగు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం వున్నాది.



**(మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** ప్రస్తుతం గత నాలుగు రోజులుగా కురున్నటువంటి వర్షాలు మరియు ఇంకొక నాలుగు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం వున్నా నేపథ్యంలో కే. దేవ్ కుమార్ జిల్లా వ్యవసాయ శాఖా అధికారి గారు రైతులకు సూచనలు ఇవ్వడం జరిగినది. ఎక్కువ వర్షాలు కురిసిన క్షేత్రాల నుండి పొలాల నుండి మురుగునీటిని వీలైనంత తొందరగా తీసివేయాల్సి ఉంటుంది రాబోవు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే నేపథ్యంలో రైతులు పొలాల్లో ఎరువులను మరియు పురుగుమందుల పిచికారిని మరియు పై పాటుగా వేసేటువంటి ఎరువులను తాత్కాలికంగా వాయిదా వేయాల్సిందిగా కోరడం జరుగుతుంది. ముఖ్యంగా భారీ వర్షం ఉన్న ప్రాంతాలలో మురుగునీరు త్వరగా పోయే విధంగా కాలువలను ఏర్పాటు చేసుకోవాలి వరి పంటలో నీటిముంపు గురి అయిన మడుల నుండి నీటిని వెంటనే తీసి మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలి వర్షాలు తగ్గిన తర్వాత నాట్లు వేయని రైతులు నాట్లు వేసుకోవడానికి ప్రణాళిక చేసుకోవాలి. ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్షసూచన ఉందనేపద్యంలో రైతులు విద్యుత్ స్తంభాలను గాని విద్యుత్ తీగలను గాని చూసుకొని పొలాల్లో తిరగాలని మోటర్ స్టార్టర్ చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అదేవిధంగా చెట్ల కింద నిలబడరాదు మరియు పశువులు మేకలు గొర్రెలను చెట్ల కింద ఉంచరాదు ముఖ్యంగా వర్షాలు ఎక్కువ కురిసిన నేపథ్యంలో పొలాల గట్ల వెంబడి నడిచేటప్పుడు విష సర్పాలు విష కీటకాల నుండి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

# సిపిఐ నియోజకవర్గ కార్యదర్శిగా బి సురేష్ బాబు



**కందుకూరు జూలై 26 (అఖండ భూమి న్యూస్):** కందుకూరు నియోజకవర్గ సిపిఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సహాయ కార్యదర్శిగా పి బాలకోటయ్య కార్యవర్గ సభ్యులుగా కే మురళీకృష్ణ వై ఆనందమోహన్ ఎన్ రామారావు సిహెచ్ దుర్గాప్రసాద్ ఎం నరసయ్య ఓలేటి కల్పన డి ఆదినారాయణ ఆహ్వానితులుగా మెండా శైలజ లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. నియోజకవర్గ కౌన్సిల్ సభ్యులుగా 25 మందిని ఎన్నుకున్నారని సురేష్ బాబు తెలిపారు. ఆగస్టు మూడు నాలుగు ఐదు తేదీల్లో నెల్లూరులో జరగనున్న జిల్లా మహాసభలకు కందుకూరు నియోజకవర్గం నుండి 11 మంది డెలిగేట్ లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రజాదర్బార్ లో ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లాజగ్గంపేట జూలై 26 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటనియోజకవర్గంలోని ప్రజల ప్రతి సమస్య పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని పలువురు హాజరై వినతి పత్రాలను ఎమ్మెల్యేకు సమర్పించారు. తమ సమస్యల పరిష్కరించమని కోరారు. ఎమ్మెల్యే తక్షణమే సంబంధిత అధికారులకు సమస్య తెలిపి సత్వరమే సక్రమ పరిష్కారం ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగామల్లేపల్లి లో తురాయి చెట్టు వద్ద నుంచి వేలిది వారి కాలవ వరకు రోడ్డు అధ్వాన పరిస్థితుల్లో ఉండడంతో తక్షణమే రోడ్డు వేయించాలని మల్లేపల్లి రైతులతో కలిసి జనసేన జిల్లా కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహం ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేయగా ఆ సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామాల్లో మౌలిక వసతుల అవసరాలపై ప్రజలు ప్రజా దర్బార్లో తెలియచేయాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్యం, నీటి సరఫరా వంటి ప్రజా అవసరాలపై ప్రజా దర్బార్లో తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమం మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, గోకాడ రాంబాబు, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్ర రావు, కాళ్ల వెంకటేష్, నాగం వెంకటపతి, ఆయిల్ స్వామి, బిట్ర ప్రభాకర్ రావు, రామకుర్తి నాగేశ్వరరావు, నంద్యాల గోపాలం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు ఆదేశాల మేరకు ప్లాస్టిక్ నిరోధానికి విస్తృత తనిఖీలు...





**చిలకలూరిపేట జూలై 26 (అఖండ భూమి న్యూస్):** నిషేధిత ప్లాస్టిక్ నిరోధానికి సి. ఏం. సి.ఏర్పాటు చేసిన మున్సిపల్ సిబ్బంది శనివారం నాడు ఒకటవ డివిజన్ లో విస్తృత తనిఖీలు చేపట్టారు చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు ఆదేశాల మేరకు ఒకటవ డివిజన్ శానిటరీ ఇనస్పెక్టర్ సి.హెచ్.రమణారావు ఆధ్వర్యంలో జరిగిన విస్తృత తనిఖీలలో తనిఖీల్లో నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు (సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, బాక్సులు, గ్లాసులు మొదలైనవి)స్వాధీనం పరుచుకున్నారు.

**అవగాహన మరియు ఆగ్రహం :** తనిఖీల్లో భాగంగా, అధికారులు వ్యాపారులకు ప్లాస్టిక్ నిషేధంపై పలు మార్లు అవగాహన కల్పించిన నియమాలను పాటించకపోతే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.పలు షాపులకు అపరాధ రుసుము విధించారు,

**చట్టపరమైన చర్యలు:** రెండవసారి కూడా నిషేధిత ప్లాస్టిక్‌తో పట్టుబడితే, వ్యాపార అనుమతులు రద్దు చేసే అవకాశం కూడా ఉంటుంది. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా నిషేధిత ప్లాస్టిక్ నిరోధానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలనూసారం పలుమార్లు ప్లాస్టిక్ క్రయ విక్రయాలు జరిపే వారికి ప్లాస్టిక్ నిరోధానికి సహకరించాలని .కొనుగోలు దారులకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని అవగాహన కార్యక్రమాలు ద్వారా విస్తృతంగా తెలియజేయడమైనదని.ప్లాస్టిక్ నిరోధానికి సహకరించని విక్రయదారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ప్లాస్టిక్ రహిత స్వచ్ఛ చిలకలూరిపేట గా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని శానటరి ఇనస్పెక్టర్ సి. హెచ్. రమణ రావు తెలిపారు . ప్లాస్టిక్ విక్రయించిన. వినియోగించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

# సామాజిక బాధ్యతతో చేపట్టిన ఉద్యమాన్ని అంచవేయడమే కొందరు కుట్ర

సామాజిక కార్యకర్త మేకల కృష్ణ



**శంఖవరం, జూలై 26 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాల రహదారుల పై నుండి భారీ టిప్పర్ల నిలుపుదల కోసం సామాజిక బాధ్యతతో తాను చేపట్టిన ఉద్యమాన్ని అణచివేసేందుకు కొందరు కుట్ర చేస్తుండగా, ఏబీఎన్ ఛానల్ వారు అసత్య ఆరోపణలు చేస్తూ కథనం ప్రసారం చేయడం కూడా కుట్రలో భాగమేనని సామాజిక కార్యకర్త మేకల కృష్ణ ఆరోపించారు. మండల కేంద్రం శంఖవరంలో శనివారం పత్రిక ప్రకటన మేకల కృష్ణ విడుదల చేశారు. ఈ ప్రకటనలో గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న టిప్పర్ల సమస్యపై నీతి, నిజాయితీగా నిబద్ధతతో ప్రభుత్వ నిబంధనలకు లోబడి చట్టపరిధిలోనే తన ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఉద్యమం ప్రారంభించేందుకు సిద్ధపడిన ఈనెల 21న తనను శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని అన్నవరం పోలీసులు బిఎన్ఎస్ఎస్ 170 ప్రకారం ముందస్తు చర్యల్లో భాగంగా తనను అరెస్టు చేసి, అనంతరం పూచీకత్తుపై విడుదల చేసినట్లు మేకల కృష్ణ తెలిపారు. దీనిని ఆసరాగా తీసుకుని కొంతమంది కుట్ర దారులతో కలసిన ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ అప్పారావు తనను అన్నవరం పోలీసులు అవినీతి, బ్లాక్మెయిలింగ్ పై విచారిస్తున్నారని ప్రసారం చేయడం ద్వారా తనపై అవినీతి ముద్రను వేసేందుకు చాలా కష్టపడ్డారు. తన అవినీతిని బయటపెట్టి విచారించేందుకు శంఖవరం రావాలనిఆయనను కోరానన్నారు. నేటికీ ఆయన తనపై కుట్రలు పన్నుతూనే ఉన్నారన్నారు. మాఫియాకు అండగా నిలిచిన నేతలకు తనను అడ్డు తొలగించుకోవడమే కొందరు లక్ష్యంగా కనబడుతుందన్నారు. అక్రమంగా క్వారీ లారీలు నడుపుతున్న మాఫియాకు స్థానికంగా కొంతమంది సహకారం అందిస్తూ, కుట్రలు చేస్తున్నారని కృష్ణ ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలతో ఏడాదిగా సాగుతున్న తన ఉద్యమంలో భాగంగా తనకు లేక పూర్వకంగా అధికారులు ఇచ్చిన సమాచారం తన వద్ద భద్రంగా ఉన్నాయని, వీటి ద్వారా న్యాయస్థానంలో పోరాటం సాగిస్తానని కృష్ణ పేర్కొన్నారు.

# శ్రీ సీతా రామలక్ష్మణ సమేత హనుమాన్, శ్రీ పట్టాభి రామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట శిఖర కలశ మహా కుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



**కలిగిరి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** కలిగిరి మండలం పెద్ద కొండూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామి స్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీ సీతారామ లక్షణ సమేత హనుమాన్ శ్రీ పట్టాభి రామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట శిఖర కలశ మహా కుంభాభిషేకంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ముందుగా గ్రామ పెద్దలు నాయకులు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. అనంతరం నవగ్రహ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మూలవిరాట్ గ్రామోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, రావుల కొల్లు సర్పంచ్ పీవీ నాయుడు, బొల్లినేని వెంకట రామారావు, మరియు గ్రామ పెద్దలు ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

# కక్షపూరితంగానే మిథున్ రెడ్డి అరెస్టు

మిథున్ రెడ్డితో ఆయన భార్య లక్ష్మీ దివ్య, కుమారుడు జస్విన్ రెడ్డి ములాఖత్



సౌకర్యాల కల్పనపై రివ్యూ పిటిషన్ నిదర్శనం

జగన్ హయాంలో మద్యం ఆదాయం పెరిగితే, అవినీతి ఎక్కడ జరిగింది

ప్రభుత్వ తప్పులకు భవిష్యత్తులో మూల్యం చెల్లించక తప్పదు

సెంట్రల్ జైలు దగ్గర మీడియాతో మాజీ ఎంపీ భరత్ రామ్

**రాజమహేంద్రవరం, జూలై 26 (అఖండ భూమి న్యూస్):** కేవలం కక్షపూరితంగానే మిథున్ రెడ్డి అరెస్టు జరిగిందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆరోపించారు. సౌకర్యాలు కల్పించాలంటూ వేసిన పిటీషన్ పై ఇచ్చిన ఆదేశాలపై ప్రభుత్వం రివ్యూ పిటీషన్ వేయడాన్ని బట్టి ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నట్టు అర్థం అవుతోందని అన్నారు. మిథున్ రెడ్డి భార్య లక్ష్మీ దివ్య, కుమారుడు జస్విన్ రెడ్డి శుక్రవారం ఉదయం సెంట్రల్ జైలులో మిదున్ రెడ్డితో ములాఖత్ కి వెళ్లారు. ఈసందర్భంగా సెంట్రల్ జైలు దగ్గర శనివారం ఉదయం భరత్ మీడియాతో మాట్లాడుతూ రివ్యూ పిటిషన్ వేసి అక్కడున్న సౌకర్యాలను తీసేయాలని చూడడం దారుణమన్నారు. అసలు ఎందుకింత కక్ష అన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో అయితే 40ఏళ్లుగా చంద్రబాబుకి వైరం ఉండొచ్చు, అది అడ్డం పెట్టుకుని కొడుకుని ఇలా ఇబ్బంది పెడితే ఆనందం పొందుతున్నారా అని భరత్ ప్రశ్నించారు. చివరకు మిథున్ రెడ్డి భార్య పిల్లలు కలవడానికి వస్తే కూడా ఏదోరకంగా ఆపే ప్రయత్నం చేస్తూ వచ్చారని భరత్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి విధానం కాదన్నారు. అసలు ప్రభుత్వ మద్యం పాలసీలో నష్టం ఎక్కడ వచ్చిందని భరత్ ప్రశ్నించారు. మద్యం విషయంలో గత ప్రభుత్వం ఎక్కడా అవకతవకలు జరగలేదన్నారు. 2019లో చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయేసరికి రూ.18వేల కోట్ల మేరకు మద్యం ద్వారా ఆదాయం ఉండేదని, అదే జగన్ ప్రభుత్వం దిగిపోయే నాటికి రూ.25వేల కోట్లకు ఆదాయం పెరిగిందని భరత్ పేర్కొన్నారు. 7వేల కోట్ల ఆదాయం పెరిగితే ప్రభుత్వానికి ఎక్కడ నష్టం వచ్చిందని ఆయన అడిగారు. రూ 3200కోట్లు అవినీతి జరిగిందని ఏవిధంగా నిరూపిస్తారని భరత్ ప్రశ్నించారు. అసలు ఏ డిస్టిలరీ వాళ్ళు పిర్యాదు చేసారన్నారు. కొంతమందిని ఎంచుకుని చితకొట్టి తప్పుడు వాంగ్మూలాలు ఇప్పించి, ఏదో ఒకవిధంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో ప్రభుత్వం మద్యం పాలసీ ద్వారా విక్రయాలు చేసినపుడు అవినీతికి ఆస్కారం ఎక్కడ అని భరత్ ప్రశ్నించారు. మరి జగన్ అమలు చేసిన విధానంలో ప్రభుత్వానికి నష్టం లేదు సరికదా, ఆదాయం రూ 7వేల కోట్లు పెరిగిందని ఆయన అన్నారు. ఇవన్నీ ప్రజలు అంతా గమనిస్తున్నారన్నారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులకు కచ్చితంగా భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని భరత్ అన్నారు.

# జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసిన ప్రజాసంఘాలు. దోషులను వెంటనే శిక్షించాలి




ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన రాయల్ కాలేజీ ప్రిన్సిపల్ గుత్తుల విజయ్ కుమార్ ను అరెస్ట్ చెయ్యాలి!

**జూలై 26 (అఖండ భూమి న్యూస్):** దోనిపాటి మహేష్ పై మంత్రి వాసం శెట్టి సుభాష్ అనుచరులు యల్లమెల్ల విజయ్ శంకర్ తదితరులు కిడ్నాప్ చేసి చిత్రహింసలు పెట్టిన కేసులో మరొక ప్రధాన కారకుడు, మంత్రి సుభాష్ మరొక ముఖ్య అనుచరుడు. నేరుగా. మహేష్ దగ్గర డబ్బు తీసుకొని మోసగాడైన ఉదయ శంకర్ కు ఇచ్చిన రాయల్ కాలేజీ ప్రిన్సిపాల్ గుత్తుల విజయ్ కుమార్ ను కేసు నుండి తప్పించడాన్ని ఖండిస్తున్నాము. అంతేకాదు నకిలీ ఉద్యోగాల రాకెట్ నడిపిన ఇద్దరిలో ఒకరైన ఉదయ శంకర్ ను రెండు దెబ్బలు కొట్టి వదిలేసి మరొక సూత్రధారి గుత్తుల విజయ్ కుమార్ ను కనీసం ఒక్క దెబ్బ కూడా వెయ్యక పోవడం వెనుక కారణాలు పోలీసులు తెలిసి కూడా మిన్నకుండడాన్ని నిరసిస్తున్నాము. ఉద్యోగాలు ఇప్పించే స్థోమత ఉదయ శంకర్ లేదని, అతడు మోసగాడని తెలిసి కూడా మహేష్ ను అడ్డం పెట్టుకొని గుత్తుల విజయ్ కుమార్ డబ్బు వసూలు చేశాడు. మహేష్ మీద దాడి చేసిన యెల్లమెల్ల విజయ్ శంకర్ కూడా అనేక మంది దగ్గర ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బు వసూలు చేసి ఉదయ్ శంకర్ కు ఇప్పించిన విషయం పోలీసులు బాధ్యతగా విచారిస్తే బయట పడుతుంది. యెల్లమెల్ల విజయ్ శంకర్, గుత్తుల విజయ్ కుమార్ ఇద్దరూ ఉదయ్ శంకర్ ఏజెంట్లుగా పని చేశారు. సఖిలే రాజశేఖర్ తో డబ్బులు ఇప్పించి మోసపోయానని ఏదో విధంగా బయట పడాలని ఉదయ శంకర్ ఆడమన్నట్టు మహేష్ డ్రామా ఆడాడు.



అందుకోసం ఉదయ శంకర్ దగ్గర మహేష్ డబ్బు తీసుకోలేదని వాళ్ళిద్దరి మధ్య జరిగిన ఆడియో టేపులే సాక్ష్యం. మహేష్ ను మాత్రమే కొట్టడానికి కారణం గుత్తుల విజయ్ కుమార్, యెల్లమెల్ల విజయ శంకర్ లు ఎవరి దగ్గరైతే డబ్బు వసూలు చేసారో ఆ బాధితుల దృష్టి లో వీళ్లిద్దరూ సచ్చీలురే, మహేష్ మాత్రమే మోసగాడు అని చిత్రీకరించడానికి మాత్రమే. చావు దెబ్బలు తిన్న మహేష్ తో పాటు ఉదయ శంకర్ ను వెయ్యి విరిగేట్టు కొట్టామని నమ్మించడానికే ఉదయ శంకర్ చేతికి నకిలీ పిండి కట్టు కట్టారు. ఇది యెల్లమెల్లి విజయ శంకర్, గుత్తుల విజయ్ కుమార్ లు పోలీసుల సహకారంతో ఆడిన మరో నాటకం, మహేష్ ను కిడ్నాప్ చేసి హింసించడం గుత్తుల విజయ్ కుమార్ కు ముందుగా తెలియడమే కాదు సంఘటనా స్థలంలో ప్రత్యక్షంగా వున్నాడు కూడా. కాబట్టి పోలీసులు మంత్రి సుభాష్ వొత్తిడిని పరిగణలోకి తీసుకోకుండా గుత్తుల విజయ్ కుమార్ ను నిందితుడిగా చేర్చి వెంటనే అరెస్ట్ చెయ్యాలని %ఎజఖ% పార్టీ మరియు ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# సంపన్నులు మానవతా దృక్పథంతో పీ-4లో భాగస్వాములు కావాలి : ప్రత్తిపాటి

పేదల్ని ఆర్థికంగా స్థితిమంతుల్ని చేయాలన్న ముఖ్యమంత్రి ఆశయానికి సహకరించాలి....

గత పాలకుల విధ్వంసంతో దెబ్బతిన్న రాష్ట్రాన్ని చంద్రబాబు ఏడాదిలో గాడిలో పెట్టారు....

త్వరలోనే ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేస్తుంది...

**చిలకలూరిపేట జూలై 26 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి మానసపుత్రిక పీ-4 పథకం... పేదల్ని ఆర్థికంగా స్థితిమంతుల్ని చేయాలన్న ధృడ చిత్తంతోనే ఆయన మార్గదర్శుల సేవల్ని కోరుతున్నారని, సంపన్నులు మానవతా దృక్పథంతో పేదలసేవలో భాగస్వాములు కావాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని 25, 26, 27, 28,29 వార్డుల్లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో పాల్గొన్నారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న ప్రత్తిపాటి.. ప్రాధాన్యత క్రమంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

**గత పాలకుల విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చంద్రబాబు ఏడాదిలో గాడిలోపెట్టారు...**

గత పాలకుల విధ్వంసంతో కోలుకోలేని విధంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఏడాదిలో చంద్రబాబు గట్టెక్కించారని, ఇంకా అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించే దిశగా పాలన సాగిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. త్వరలోనే ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు



చేయనుందన్న ప్రత్తిపాటి.. భర్తల్ని పోగొట్టుకున్న ప్రతి వితంతువుకి పింఛన్ అందుతుందన్నారు. ఆగస్ట్ 15 నుంచి ప్రారంభమయ్యే ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. యువతకు ఉపాధే లక్ష్యంగా పలుకంపెనీలతో ఒప్పందాలు.. పెట్టుబడులు సాధన దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. త్వరలోనే నిరుద్యోగ యువతకు నెలవారీ భృతి అందించనుందన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే ఎస్సీ, ఎస్టీ యువతకు ఇప్పటికే ప్రభుత్వం ఉచిత శిక్షణను అందిస్తోందన్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించిన ప్రత్తిపాటి.. అక్కడే అధికారులతో మాట్లాడి.. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని ఆదేశించారు.



వర్షాకాలంలో అంటువ్యాధులు, రోగాలు ప్రబలకుండా వార్డుల్లో క్రమం తప్పకుండా శానిటైజేషన్ చర్యలు చేపట్టాలన్నారు. మురుగునీరు, వర్షపు నీరు రోడ్లపైకి చేరకుండా ఎప్పటికప్పుడు కాలువలు శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పిల్లి కోటి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, , పఠాన్ సమాధ్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమలా రవి, కందుల రమణ, మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ప్రెసిడెంట్ సెక్రటరీలు, తెలుగు మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యువతి యువకులు దేశ సమగ్రతను కాపాడాలి




నెహ్రూ యువ కేంద్రం, లిఫ్ట్ రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ, శ్రీ వేమ ఎన్జీవో ఆధ్వర్యంలో

విద్యార్థులకు వ్యాచారచన పోటీలు విజేతలకు వారికి బహుమతులు

కళాశాల వైస్ ప్రిన్సిపల్" పి మంగమ్మ"

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 26 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర విశాఖపట్నం మరియు లిఫ్ట్ రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ, మరియు శ్రీ వేమా ఎన్జీవో సంయుక్త ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా, కొయ్యూరు మండలం, మర్రిపాలెం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో శనివారం కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థులకు కార్గిల్ విజయ్ దివాస్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి మంగమ్మ మాట్లాడుతూ 1999 సంవత్సరంలో భారత సైన్యం పాకిస్తాన్ సైన్యంపై యుద్ధం చేసి పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లో గల భూభాగాన్ని తిరుగు తెచ్చే క్రమంలో భారత్ పాక్ సైన్యాలకు యుద్ధం జరిగిందని ఆ యుద్ధంలో సుమారు 500 మంది ప్రాణాలు అర్పించారని తెలిపారు. దీనిని స్మరించుకుని వారికి నివాళులు అర్పించి వారి ఆత్మ శాంతి కలగాలని కోరారు. శ్రీవేమా ఎన్జీవో సెక్రెటరీ బొలెం శివ మాట్లాడుతూ ప్రస్తుత యువతి యువకులు ప్రతి ఒక్కరూ కూడా దేశభక్తిని పెంపొందించుకోవాలని వీర జవాన్ల లా మనం కూడా ధైర్యంగా ముందుకెళ్లి దేశ సమగ్రతను కాపాడాలని, ప్రస్తుత యువత మిలట్రీ, ఎయిర్ ఫోర్స్, నేవీ లలో చేరి దేశానికి సేవ చేయాలని కోరారు. ఈ యుద్ధం భారతదేశంలో గల కార్గిల్ అనే జిల్లాలో జరిగింది కాబట్టి దీనికి కార్గిల్ విజయ్ దివాస్ గా ఆనాటి ప్రభుత్వం నామకరణం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలో గెలుపొందిన మొదటి బహుమతి సాధించిన కే సంధ్య,రెండో బహుమతి ఎల్ ధనలక్ష్మి,మూడో బహుమతి ఎం సంజనా ప్రియా కు అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో లిఫ్ట్ రూరల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ సిహెచ్ వి ఎస్ ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు వృత్తి నైపుణ్య శిక్షణ పొందాలని ప్రస్తుత కాలంలో ప్రభుత్వ ఉద్యోగాలు రావడం చాలా కష్టమైందని తెలియజేస్తూ భారతదేశ అభివృద్ధిలో అందరూ పాలుపంచుకోవాలని కోరారు ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ కే రమ్య, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ముక్కుడుపల్లి జగదీష్, కళాశాల అధ్యాపకులు బి కృష్ణ, డి శ్రీనివాసరావు, బి కుమారి, డి శ్రీనివాసరావు, జె భువనేశ్వరి దేవి, ఎస్వి రమణ, విద్యార్థులు పాల్గొన్నారు

## సచివాలయం, ఆర్ఎస్కే భవన నిర్మాణాలను పూర్తి చేయాలి

సూపర్ సర్పంచ్" కోడా రాజబాబు"పెసా కమిటీ ఉపాధ్యక్షుడు "పి మోహన్"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 26 (అఖండ భూమి న్యూస్):** ప్రజల సౌకర్యార్థం అట్టహాసంగా నిర్మాణాలు చేపట్టిన గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రాల భవనాలను పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని ఎం మాకవరం పంచాయతీ సూపర్ సర్పంచ్ మండలంలోని కోడా రాజబాబు, పెసా కమిటీ ఉపాధ్యక్షుడు ఈ మోహన్ అధికారులను డిమాండ్ చేశారు మండలంలోనే మొట్టమొదటిసారిగా సుమారు రూ.46లక్షల నిధులతో సచివాలయం, రూ.30లక్షల నిధులతో ఆర్ఎస్కే భవన నిర్మాణాలకు, అప్పటిఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, అరకు ఎంపీ మాధవితో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కానీ ఇప్పటికీ వాటి నిర్మాణం పూర్తి కాలేదన్నారు. దీంతో ప్రజలు, సంబంధిత అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అనేక మార్లు. జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కనీస స్పందన కానరావడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి వెంటనే అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలు పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకురావాలని వారి సందర్భంగా కోరారు

# డస్ట్ బిన్ ల పంపిణి



**జి.మాడుగుల, జూలై 26 (అఖండ భూమి న్యూస్):** గ్రామంలో చెత్త ఎక్కడైతే అక్కడ పడెయ్య కుండా తడి, పొడి చెత్తను వేర్వేరు గా వేయాలనే ఉద్దేశ్యం తో శనివారం మద్దిగరువు లో డస్ట్ బిన్ లను పంపించేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ కిడారి రమేష్ మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత, వాతావరణ పరిస్థితుల కారణంగా చెత్త పేరుకు పోకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి కృషి చేయడం మా ఉద్దేశం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త కిడారి పుష్పవతి, వార్డు సభ్యురాలు కిడారి లలిత, అంగన్‌వాడీ టీచర్ కొలకాని నారాయణమ్మ పాల్గొన్నారు.

# ఘనంగా కోడి రామకృష్ణ ఫిలిం అవార్డ్స్ 2025 ప్రదానం

**యర్రగొండపాలెం జూలై 26 (అఖండ భూమి న్యూస్):** తెలుగు సినీ పరిశ్రమలో ప్రత్యేకతను సొంతం చేసుకున్న స్వర్గీయ ప్రముఖ దర్శకుడు కోడి రామకృష్ణ జయంతిని పురస్కరించుకుని ఈ ఏడాది "కోడి రామకృష్ణ ఫిలిం అవార్డ్స్ %-% 2025" ను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్ ప్రాంగణంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామా సత్యనారాయణ, సంయుక్తంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ నటులు సుమన్, మురళీమోహన్, కవిత, అల్లరి నరేష్,దర్శకుడు రేలంగి నరసింహారావు,వాము ఉపాధ్యక్షుడు పడిగల రాజు, కళావిభూషణ్,ఎన్టీఆర్ జాతీయ రత్న అవార్డ్ గ్రహీత డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు హాజరై ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ వేడుకల్లో విభిన్న విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 50 మందికి "కోడి రామకృష్ణ ఫిలిం అవార్డ్స్ %-% 2025" ని ఘనంగా



ప్రదానం చేశారు. నటన, దర్శకత్వం, సాంకేతిక విభాగాలు, పాటలు, నేపథ్య సంగీతం, లఘు చిత్రాలు, వెబ్ సిరీస్‌లు, వాస్తవ సంఘటనల ఆధారిత కథనాలపై అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ "కోడి రామకృష్ణ ఎన్నో భక్తిరస చిత్రాలను, విజువల్ వండర్స్‌ని తెలుగు సినిమా రంగానికి అందించారు. ఆయన జ్ఞాపకార్థంగా ఇలాంటి పురస్కారాల ద్వారా కొత్త తరాల ప్రతిభను గుర్తించడం అభినందనీయమైంది," అన్నారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సినీ రంగ ప్రముఖులు, రచయితలు, కళాకారులు, యువ దర్శకులు, సంగీత దర్శకులు పాల్గొనడం విశేషం. కార్యక్రమం ముగింపు వరకు ఉత్సాహభరితంగా సాగింది. ఇది కేవలం అవార్డుల వేడుక మాత్రమే కాదు %-% కోడి రామకృష్ణ గారి స్ఫూర్తిని స్మరించుకునే ఒక నూతన ఆరంభం అనే వ్యాఖ్యలు పలువురు సినీ ప్రముఖుల నోట వినిపించాయి.

# ఉపాధి హామీ చట్టానికి తూట్లు పోడు స్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరి



సూపర్ సిక్స్ పథకాలు అమలుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి...

ప్రతి పేదవానికి ఇంటి స్థలం రెండు ఎకరాల పొలం ఇచ్చే విధంగా ప్రభుత్వాలు చొరవ చూపాలి...

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్

**నెల్లూరు జూలై 26 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు నగరంలోని రామకోటయ్య భవన్లో శనివారం ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు దర్గా బాబు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆవుల శేఖర్ మాట్లాడుతూ....కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కమ్యూనిస్టుల పోరాటంతో సాధించుకున్న ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తుందని దానికి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా పక్క శాఖలకు మళ్లించి ఉపాధి హామీ కూలీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రజలకు మంచి పరిపాలన అందించే దిశగా ఆలోచన చేయకుండా కులం పేరుతో, మతం పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతూ కేంద్ర ప్రభుత్వం పబ్బం గడుపుతుందని ఈ పద్ధతిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క పథకాన్ని కూడా అమలు చేయడం లేదని మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కానీ అదే విధంగా సూపర్ శిక్ష పథకాలు ఇచ్చిన అనేక హామీలను అమలుపరచకపోగా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని దీని తిప్పి కొట్టే విధంగా మన సంఘం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా స్మార్ట్ మీటర్ల పేరు తోటి పేద ప్రజల ఒనడ్డి విరిచే దానికి రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించిందని స్మార్ట్ మీటర్లను ఎక్కడికక్కడ అడ్డుకోవాలని అదేవిధంగా పెంచుతున్న విద్యుత్ ఛార్జీలను తగ్గించే విధంగా మన సంఘం పోరాటాల ను నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ప్రతి పేదవానికి ఇంటి స్థలం కోసం కేటాయించాలని బాధిత ప్రజలను సమీకరించి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఇళ్ల స్థలాలు ఇప్పించే విధంగా మన పోరాటాలు ఉండాలని కోరారు. అదేవిధంగా భూమి ఉండాలని ఏదైతే మన నినాదం ఉందో అదే తరహాలో ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాలు పొలం ఉండే విధంగా ప్రభుత్వ భూములను గుర్తించి మన సంఘం ఆధ్వర్యంలో పేద ప్రజలకు పంచే విధంగా భవిష్యత్తులో భూ పోరాటాలకు నాంది పలికి పోరాటాలను రూపొందించుకొని ప్రభుత్వ భూములను నిరుపేదలకు పంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మన సంఘం బలంగా ఉండాలంటే గ్రామ సంఘాలు ఏర్పాటు చేయాలని మండల కమిటీలు, నియోజకవర్గ కమిటీలను ఏర్పాటు చేసుకొని సంఘ నిర్మాణాన్ని పటిష్ట పరచాలని జిల్లా నాయకత్వానికి సూచించారు. జిల్లా సమితి సమావేశం అనంతరం జిల్లా నాయకత్వంలో మార్పులు, చేర్పులు చేశారు. జిల్లా అధ్యక్షులుగాపి లీలా మోహన్,డిప్యూటీ జనరల్ సెక్రటరీగా డి దర్గాబాబు లను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ ఆధ్వర్యంలో జిల్లా సమితి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవిష్యత్ కార్యాచరణ జిల్లా కార్యదర్శి నంది పోగు రమణయ్య వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దందూరి కామేశ్వరరావు, నాయకులు భూమి విజయకుమార్, చలంచర్ల చిన్నయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## చలో దోర్నాలకు తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు



**యర్రగొండపాలెం జూలై 26 (అఖండ భూమి న్యూస్):** పెద్దదోర్నాలలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో శనివారం యర్రగొండపాలెం మండలం నుంచి తెలుగు తమ్ముళ్లు భారీ స్థాయిలో పెద్దదోర్నాలకు తరలి వెళ్లారు. టిడిపి యర్రగొండపాలెం క్లస్టర్ ఇంచార్జి షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో తెలుగు యువత జిల్లా నాయకులు షేక్ వలితో పాటు ఆ పార్టీ కార్యకర్తలు యర్రగొండపాలెం నుంచి కొత్తమాసు సుబ్రమణ్యం, అనుమాలశెట్టి సుబ్బారావు, ఎస్వీఆర్. నక్కా రాములు,పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ల మల్లికార్జు, ఇమ్మడిశెట్టి శివకృష్ణ, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు గౌడ్, గోళ్ల సుబ్బారావు, క్రిష్టయ్య, ప్రసాద్, మూడమంచు శ్రీను, యల్లయ్య, కొల్ల ధనవంతు, రాములు తదితరులు పాల్గొన్నారు.మురారిపల్లి నుంచి మేగడం సుబ్బారెడ్డి, కైపు బ్రహ్మారెడ్డిల ఆధ్వర్యంలో పెద్దదోర్నాలకు భారీగా తరలివెళ్లారు.

## ఘనంగా ప్రగాడ కోటయ్య 110 జయంతి



**చెరుకుపల్లి మండలం జూలై 26 (అఖండ భూమి న్యూస్):** అప్రజా బంధు ప్రగాఢ కోటయ్య ది:26-7-1915 నా నిడుబ్రోలు లో జన్మించారు ఆయన ఉన్నత చదువులు చదివి %ష్ఘుఅ ప్రశీఎవం% టెక్నాలజీ మద్రాసులో చదివి ఆచార్య రంగా గారి పిలుపు మేరకు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని తదుపరి చేనేత పరిశ్రమపై అనేక అధ్యయనాలు చేసి 1952 నుండి 1962 వరకు 69 టూ 1972 వరకు %ఎ శ్రీ-ూ% గా మూడుసార్లు 1974 నుంచి 1980 వరకు ఎమ్మెల్సీగాను మరియు 1990 నుండి 1995 వరకు రాజ్యసభ సభ్యులుగా ఉండి అనేక పదవులు మరియు ప్రగాఢ కోటయ్య గారి పేరు వెంకటగిరిలో హ్యాండ్ హెూమ్ టెక్నాలజీ కాలేజీలు జరుగుచున్నవి చేనేత అంటే ప్రగాఢ కోటయ్య కోటయ్య అంటే చేనేత అనేది సత్యం ఈ కార్యక్రమంలో ఆరుంబాక అధ్యక్షులు. దివి రాంబాబు సాయి రాజేంద్ర కార్య అధ్యక్షులు దివి శ్రీనివాసరావు కందుల వెంకటేశ్వరరావు రాజోలు చేనేత అధ్యక్షులు గొర్ర రమేష్ పార్టీ కార్యదర్శి కొల్లేటి రాము తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ప్రశాంతి కేసులో విచారణకు రాలేను

మాజీ మంత్రి అనిల్ కుమార్



**నెల్లూరు, జూలై 26 (అఖండ భూమి న్యూస్):** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలున్న క్రమంలో వైసీపీ మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు ఈ నెల 23న పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అనిల్ కుమార్ పై స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. శనివారం (జులై 26) విచారణకు హాజరు కావాలంటూ కోవూరు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులపై స్పందించిన మాజీ మంత్రి అనిల్ కుమార్ విచారణకు హాజరు కాలేనని లాయర్ల ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. వ్యక్తిగత కారణాలతో పాటు క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన క్రమంలో విచారణకు హాజరు కాలేనని అనిల్ కుమార్ తెలిపారు. విచారణను తప్పించుకునే ఉద్దేశం తనకు లేదని.. లాయర్ల ద్వారా పోలీసులకు సమాచారం అందించినట్లు అనిల్ కుమార్ తెలిపారు. త్వరలోనే విచారణకు హాజరవుతానని స్పష్టం చేశారు. ఏపీ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపిన ఈ కేసుకు సంబంధించి విచారణకు అనిల్ కుమార్ గైర్హాజరవ్వడం హాట్ టాపిక్ గా మారింది. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిపై అనుచిత వ్యాఖ్యల కేసులో మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో ప్రసన్నకుమార్ ను నిందితుడిగా చేర్చిన పోలీసులు, మాజీ మంత్రి అనిల్ కుమార్ కు కూడా నోటీసులు జారీ చేశారు. ప్రశాంతి రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసారంటూ ప్రసన్నకుమార్ ఇంటిపై ఆమె అనుచరులు దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేశారు.

## ఆలమూరు ఏడిఏ గా సిహెచ్ కె వి చౌదరి.



**ఆలమూరు, జూలై 26 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా సిహెచ్ కెవి చౌదరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన రంపచోడవరం ఏడిఏ గా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఏడిఏ నాగేశ్వరరావు గత నెలలో పదవీ విరమణ చేయడంతో ఆలమూరు ఏడిఏగా సిహెచ్ కెవి చౌదరిని నియమించారు. దీనిలో భాగంగా శనివారం ఆలమూరు ఏడిఏ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ కెవి చౌదరిని వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది తోపాటు పలువురు రైతులు అభినందించారు.

# నర్సిపూడి సొసైటీ ఛైర్ పర్సన్ గా రాయుడు వెంకటస్వామి(బాబ్జి)ప్రమాణ స్వీకారం

**ఆలమూరు,జూలై 26(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలంలో నర్సిపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ నూతన చైర్ పర్సన్ గా రాయుడు వెంకటస్వామి(బాబ్జి) తోపాటు సభ్యులుగా కండిబోట్ల బాలాజీ,నవాబుపేట గ్రామానికి చెందిన దూడల క్షైమంతరాజు లు శనివారం ఉదయం పదవీ బాధ్యతలు స్వీకరించారు.అనంతరం వారి చేత సీఈవో జి.కొండలరావు బాధ్యతలు తీసుకున్నట్లు సంతకాలు చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలమూరు మండలం మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్పర్సన్ దున్నే స్వామి నాయుడు, సలాది నాగేశ్వరరావు, వంటిపల్లి సతీష్, రాయుడు సతీష్, వద్దే దొర నాయుడు, ఉండమట్ల బాలకృష్ణ, సూరపురెడ్డి సత్య ఈ కార్యక్రమంలో పాల్గొని త్రిసభ్య కమిటీ సభ్యులకు పూల దండలు వేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్పర్సన్ రాయుడు వెంకటస్వామి(బాబ్జి)



మాట్లాడుతూ నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినటువంటి కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు మరియు కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, ఆలమూరు మండలం మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్ పర్సన్ దున్నే స్వామి నాయుడు వారికి,సంఘ రైతులకు నాయొక్క ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. నర్సిపూడి గ్రామ వ్యవసాయ సహకార పరపతి సంఘ అభివృద్ధికి,సంఘ రైతులకు సేవలు చేయడానికి నిరంతరం నా వంతు కృషి చేస్తానని రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూస్తానని హామీ ఇచ్చారు.రైతులకు అన్ని వేళల అందుబాటులో ఉంటానని ఈ సభాముఖంగా తెలియజేసుకుంటున్నానన్నారు. త్వరలో ఈ సొసైటీ కి స్టోరేజ్ గోడౌన్ నిర్మించడానికి స్థానిక శాసనసభ్యుల సహాయ సహకారాలు అందించాలని కోరతానన్నారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన అతిరధమహారధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల ఎంపీడీవో రాజు హాజరై త్రిసభ్య కమిటీ వారిని శాలువాతో సత్కరించి అభినందించి వారు మాట్లాడుతూ నర్సిపూడి గ్రామానికి మండల పరిషత్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆలమూరు మండల నలుమూలల నుండి కూటమి నాయకులు,కార్యకర్తలు మరియు నర్సిపూడి రజక సంఘ సభ్యులు గ్రామ ప్రజలు అధికారులు,అంగనవాడి టీచర్స్,డ్వాక్రా యానిమేటర్స్, మరియు సంఘ రైతులు,సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసాల మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కోనసీమ జిల్లా వైకాపా ఇన్చార్జ్ చిర్ల జగ్గిరెడ్డి.



**ఆలమూరు,జూలై 26 (అఖండ భూమి న్యూస్):** హామీల అమలులో విఫలమైన కూటమి ప్రభుత్వం.నమ్మించి మోసాగించడం చంద్రబాబు నైజం.జగనన్న రాజ్యం మళ్లీ వస్తేనే పేదల కష్టాలు తీరుతాయని కోనసీమ జిల్లా వైకాపా ఇన్చార్జ్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు.ఎన్నికల హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలంకు సంబంధించి బాబు ష్యురిటీ మోసం గ్యారెంటీ రీ కాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో పై వైకాపా మండల అధ్యక్షుడు తమ్మన శ్రీనివాసు అధ్యక్షతన మండల కేంద్రమైన ఆలమూరు శ్రీ వినాయక కళ్యాణ మండపంలో జరిగిన వైయస్సార్సీపి మండల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిర్ల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చక అన్ని వర్గాల ప్రజలను మోసగిస్తున్నారన్నారు. అనేది కూడా తెలుస్తుందన్నారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేఖత వచ్చిందని అన్నారు.సుపరిపాలనలో తొలి అడుగు అంటూ టిడిపి చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు ఎవ్వరూ నమ్మడం లేదన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం చురుకైన కార్యకర్తలతో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి నాగిరెడ్డి, మండల పరిశీలకులు సిరిపురపు శ్రీనివాసు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, నెక్కింటి వెంకటరాయుడు, ఎన్ లావణ్య కుమార్ రాజా, గుణ్ణం రాంబాబు, నామాల శ్రీనివాసు, యనమదల నాగేశ్వరరావు, ఎన్ నాగమోహన్ రెడ్డి, ఎస్.కె షరీఫ్, ఆకుల పండు, కుడుపూడి శ్రీనివాసు, నెక్కింటి సూర్య ప్రకాష్ రావు, యు సుందర విజయం,బుద్దిగ చిన్న, దొండపాటి వెంకటేశ్వరరావు, వైఎస్ఆర్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అద్భుత ఫలితాలు సాధించిన పదవ తరగతి విద్యార్థులకు గౌరవ కలెక్టర్ గారిచే సన్మానం



**(సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో సంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానం సాధించి,%×××% బాసర %ు% మహబూబ్ నగర్ లలో అత్యధిక సీట్లు సాధించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం లో నిలిచి సంగారెడ్డి జిల్లా ప్రత్యేకత చాటుకుంది. ఈ రోజు కలెక్టరేట్ కార్యాలయం, సంగారెడ్డి నందు గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీమతి పి . ప్రావీణ్య మేడం గారు పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను సన్మానించి వారికి వ్యక్తిత్వ వికాసం కు సంబంధించిన తొమ్మిది పుస్తకాల సెట్ ను ఇవ్వడం జరిగింది. విద్యార్థులు అందరూ భవిష్యత్తులో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, వారి తల్లిదండ్రులకు, వారు చదువుకున్న పాఠశాలకు పేరు తేవాలని, సంగారెడ్డి జిల్లాను విద్యారంగంలో ముందు ఉంచాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్స్పైర్ నామినేషన్ సంబంధించిన కరపత్రాన్ని కూడా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు గారు ,సీఎంఓ వెంకటేశం, ఏ ము ఒ బాలయ్య , డి స్ ఒ పి.సిద్ధారెడ్డి, మండల విద్యాధికారి జోగప్ప, ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య, యాదవ రెడ్డి, సోమశేఖర్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉదయగిరి మండల వైసీపీ కన్వీనర్ గా కొండా రాజగోపాల్ రెడ్డి నియామకం



**ఉదయగిరి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** ఉదయగిరి మండల వైయస్సార్సీపి కన్వీనర్ గా కొండా రాజగోపాల్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఉదయగిరి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా కొండా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకం ఉంచి పదవి ఇవ్వడం పట్ల మేకపాటి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో వైఎస్ఆర్సిపి బలోపేతం కోసం ప్రతి ఒక్కరిని సమన్వయ పరుచుకుంటూ ముందుకు వెళ్తానన్నారు. వైయస్సార్సీపి భవిష్యత్తులో తలపెట్టే ప్రతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరి సహకారంతో ముందుకు వెళుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. వైఎస్ఆర్సిపి మరింత విస్తృత స్థాయిలో బలపడేందుకు ప్రతి ఒక్కరి సహకారం కావాలని కోరారు.

## పోలేరమ్మ తల్లి జాతరలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే



**కావలి జూలై 26 (అఖండ భూమి న్యూస్):** కావలి రూరల్ మండలం కొత్తసత్రం రెడ్డిపాలెంలో వైభవంగా శ్రీ పోలేరమ్మ తల్లి జాతర జరిగింది. భారీగా భక్తులు వచ్చే అమ్మవారు పొంగళ్ళు పెట్టి నైవేద్యాలు సమర్పించారు.స్థానిక కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు జాతరలో ముఖ్య అతిథిగా పాల్గొని పోలేరమ్మ తల్లి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికిన పోలేరమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామస్తులు...పోలేరమ్మ తల్లి ఆశీస్సులు గ్రామం నియోజకవర్గ ప్రజలపై నిండుగా ఉండాలని కోరారు..భారీగా పాల్గొన్న భక్తులు..

## పైడిపాల సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 26 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామానికి చెందిన జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు సీనియర్ టిడిపి నాయకులు పైడిపాల సత్యనారాయణ భార్య శేషయ్యమ్మ అనారోగ్యం క్షీణించడంతో ఆమెను శనివారం సాయంత్రం పలకరించి వారి భర్త పైడిపాల సత్యనారాయణ ను పరామర్శించి ఆమె ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ముంద్రు ఎర్రబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, కానవరెడ్డి రామకృష్ణ, సియాదుల పెద్దకాపు, తొగరు యేసు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మడ అడవుల పరిరక్షణ దినోత్సవం





**కాట్రేనికోన జూలై 26 (అఖండ భూమి న్యూస్):** మడ అడవుల సంరక్షణ,అభివృద్ధి అందరి బాధ్యతని ఎఫ్ ఆర్ ఓ జి ఈశ్వర రావు అన్నారు.కాట్రేనికోన మండల పరిధిలోని కందికుప్ప లైట్ హౌస్ ప్రాంతంలో అంతర్జాతీయ మడ అడవులు పరిరక్షణ దినోత్సవం సందర్భంగా శనివారం వన సంరక్షణ సమితి సభ్యుల అధర్వంలో మొక్కలను నాటడం జరిగిందన్నారు,ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ ఈశ్వర రావు మాట్లాడుతూ మడ అడవుల సంరక్షణ,అభివృద్ధి కొరకు,ఇతర జీవ వైవిద్య సంబంధిత కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అటవిశాఖాధికారి ఎమ్ వి ప్రసాద్ రావు పర్యవేక్షణలో నిర్వహించారు.కందికుప్ప డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి నాగ సత్యనారాయణ మాట్లాడుతూ నదీ జలాలు సము ద్రంలో కలిసే చోట చిత్తడి నేలల్లో మడ అడవులు పెరుగుతాయన్నారు.తీర ప్రాంతానికి సహజ సిద్ధ రక్షణ గోడగా నిలిచి ఉంటాయన్నారు,తీరప్రాంతాల్లో ఉప్పు నీటిలో పెరిగే చెట్లు,పొదల సముదాయమన్నారు.ఈ అడవులు ఎన్నో జీవరాశులకు జీవనాధారమన్నారు.ఇవి సముద్ర తీర ప్రాంతాలకు రక్షణ కవచంగా మడ అడవులు నిలుస్తున్నాయన్నారు, అడవులు వరదల నుంచి,తుఫాను నుండి ఆ ప్రాంతన్ని నేల కోతకు గురికాకుండా కాపాడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎమ్ సత్యసాయిబాబా,శ్రీనివాస్,డి ఎస్ ఎన్ మూర్తి,వన సంరక్షణ సమితి చైర్మన్ రేవు భైరవ మూర్తి, తదితరులున్నారు.

## వైపాలెంలో వాహనాల తనిఖీలు

మోటార్ సైకిల్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

కారు నడిపేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలి

మార్కాపురం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎ మాధవరావు



**యర్రగొండపాలెం జూలై 26 (అఖండ భూమి న్యూస్):** ప్రాంతీయ రహదారి భద్రతను పెంపొందించడానికి, నిబంధనలకు లోబడిన డ్రైవింగ్ విధానాన్ని ప్రోత్సహించేందుకు జిల్లా ఉపరవాణా అధికారి ఆదేశాల మేరకు యర్రగొండపాలెం మండల పరిధిలో శనివారం ప్రత్యేక వాహన తనిఖీ డ్రైవ్ నిర్వహించారు.ఈ స్పెషల్ డ్రైవ్లో ఫిట్నెస్, టాక్స్ లేకుండా నడుస్తున్న వాహనాలను గుర్తించి సంబంధిత మోటార్ వాహనాలపై చర్యలు తీసుకున్నారు. ఏపి 01 డబ్ల్యూ 7273 నంబర్ గల అశోక్ లేలాండ్ డీసీఎం వాహనంపై రూ.11,430 జరిమానా విధించి వాహనాన్ని సీజ్ చేశారు. అదే విధంగా ఏపి 39 యుజె 4710, ఏపి 30 టిహెచ్ 5842 అనే రెండు ఫిగ్గో వాటర్ ప్లాంట్ ఆటో వాహనాలపై రూ.11,000 జరిమానా విధించారు. ఈ డ్రైవ్ ను మార్కాపురం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎ మాధవరావు స్వయంగా పర్యవేక్షించగా వాహనాల సీజ్ ప్రక్రియను యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ మాధవరావు మాట్లాడుతూ ప్రతి మోటార్ సైకిల్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కారు నడిపేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ వాడాలి. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ వాడకూడదు. ఇది ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుంది. అప్పుడే వయస్సు పూర్తి కాని మైనర్లకు వాహనాలు అందించకూడదు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఆయన వెంట. సిబ్బంది. పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559